

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 400 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | బుధవారం 23 ఏప్రిల్ 2025 | వెల : 4/-

# అంతకు మించితే బిల్ కట్!




## ఇందిరమ్మ ఇళ్ల కీలక అప్‌డేట్

**600 చదరపు అడుగులు ఇళ్ల దాటితే నో మనీ**

**ఆందోళన వ్యక్తం చేస్తున్న అవగాహన లేని లబ్ధిదారులు**

**లబ్ధిదారులకు ఇంటి నిర్మాణంపై అవగాహన కల్పించకపోవడంతో సమస్య**

**47 మందికి రూ.లక్ష చొప్పున చెల్లింపు**

హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టింది. పేదవాడికి సొంతింటి కలను సాకారం చేసేందుకు నడుం బిగించింది. ఈ పథకం అమలు చేసిన దగ్గరి నుంచి రోజుకో వార్త బయటకు వస్తుంది. ఇప్పుడు తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకంలో చేపట్టే గృహ నిర్మాణంలో ప్రభుత్వం నిర్ణయించిన విస్తీర్ణం మించితే అనర్హుల కిందే గుర్తిస్తున్నారు. కొందరు అవగాహన లోపంతో ఉన్నంత స్థలంలో ఇంటి నిర్మాణం చేపట్టి, ఇప్పుడు విషయం తెలిసి నిరాశ చెందుతున్నారు. లబ్ధిదారులకు ఇంటి నిర్మాణంపై అవగాహన కల్పించకపోవడంతో సమస్య ఎదురవుతోందని, ఇలా నిర్మించిన వారంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పథకంలో భాగంగా సొంత ఇంటి స్థలం కలిగి ఉన్న పేదవారు 400 నుంచి 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో వారికి ఇష్టమొచ్చినట్లు ఇల్లు నిర్మించుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. లబ్ధిదారులకు పలు విడతల్లో రూ.5 లక్షల సాయం అందించనున్నట్లు పేర్కొంది. అయితే కొందరు మాత్రం 600 చదరపు అడుగులకు మించి నిర్మాణం చేపట్టారు. దీంతో వీరికి మొదటి విడతగా పునాది స్థాయిలో చెల్లించే రూ.లక్ష నిలిపివేస్తున్నారు. 600 చదరపు అడుగుల స్థలం మించి నిర్మాణం చేపట్టిన వారు పేదలు కాదని, వారికి ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తించదని చెల్లింపులను నిలిపివేస్తున్నారు. దీంతో లబ్ధిదారులు - మిగతా3లో



## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

**ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 66.89 శాతం**

**ఇంటర్ సెకండర్ ఇయర్‌లో 71.37 శాతం ఉత్తీర్ణత**

**మే 22 నుంచి అడ్వాన్సడ్ పరీక్షలు**

హైదరాబాద్

తెలంగాణ ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాలు విడుదలయ్యాయి. ఇంటర్‌బోర్డు కార్యాలయంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫలితాలను విడుదల చేశారు. తెలంగాణలో ఈ ఏడాది మార్చి 5 నుంచి 25 వరకు రాష్ట్ర వ్యాప్తంగా 1532 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు నిర్వహించారు. మొత్తం 9,96,971 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. ఇంటర్ పరీక్షలు రాసిన వారిలో 4.88 లక్షల మంది ఫస్టియర్ విద్యార్థులు ఉండగా.. 5 లక్షలకు మంది సెకండియర్ విద్యార్థులు ఉన్నారు. మూల్యాంకనం పూర్తి - మిగతా3లో

# మీ లేఖను చారిత్రక నగరంలో చదివాను

- రాహుల్ గాంధీ లేఖపై రేవంత్ రెడ్డి స్పందన
- 'రోహిత్ వేముల' చట్టం తీసుకురావాలని రాహుల్ గాంధీ లేఖ
- 'ఎక్స్' వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి
- రాహుల్ గాంధీ స్ఫూర్తిదాయకమైన పిలుపు తనను బలంగా తాకిందన్న రేవంత్ రెడ్డి



హైదరాబాద్

తెలంగాణలో విద్యార్థుల ఆత్మహత్యలను నివారించేందుకు, విద్యాసంస్థల్లో వివక్షను రూపుమాపేందుకు ప్రత్యేకంగా 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాసిన లేఖపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు సోమవారం పార్టీ అగ్రనేత రాసిన లేఖను ముఖ్యమంత్రి సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' ద్వారా పంచుకున్నారు. రాష్ట్రంలో యువతకు భద్రత కల్పించే దిశగా చట్టం అవసరమని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు. రోహిత్ వేముల, పాయల్ తాడ్వీ, దర్శన్ సోలంకి వంటి ఎందరో ఉజ్వల భవిష్యత్తు కలిగిన యువకులు అర్ధాంతరంగా తనువు చాలించడం దురదృష్టకరమని రాహుల్ గాంధీ తన లేఖలో ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విషాద ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మొదలు రోహిత్ వేముల వరకు ఎంతో మంది ఎదుర్కొంటున్న వివక్షకు చరమగీతం పాడేలా, - మిగతా3లో



## ఉగ్రవాదుల దష్టపన్నాగం ఎన్నటికీ నెరవేరదు

- హవల్గాం ఉగ్రదాడిపై మోదీ
- ఉగ్రవాదంపై పోరాటానికి భారత్ కృతనిశ్చయాన్ని ఇలాంటి దుష్టశక్తుల పన్నాగాలు నీరుగార్చలేవని
- ఈ దురాగతానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతామని, ఎవరినీ విడిచిపెట్టే ప్రసకే లేదు

## రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేయాలి

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- లగచర్లలో ఎక్స్‌ట్రాలు చేసి ప్రజలను చిత్ర హింసలు పెట్టి, ఆడపిల్లల మీద అఘాయిత్యాలకు పాల్పడ్డ పోలీస్ అధికారులను డిస్మిస్ చేయాలి
- దొంగచాటుగా భూసేకరణ చేయడం ఆపకపోతే కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ అవుతుంది



హైదరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రిగా, హోం మినిస్టర్‌గా, కొడంగల్ ఎమ్మెల్యేగా లగచర్లలో పోలీసులు చేసిన దౌర్జన్యానికి బాధ్యత తీసుకొని.. సిగ్గు ఉంటే ముక్కు నేలకి రాసి రేవంత్ రెడ్డి రాజీనామా రాయాలి అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. లగచర్ల ఘటనపై ఎన్‌హెచ్‌ఆర్సీ సంచలన విషయాలు బయటపెట్టారు. లగచర్ల రైతులను కొట్టి, శారీరకంగా హింసించారని జాతీయ మానవ హక్కుల కమిషన్ దర్యాప్తు బృందం - మిగతా3లో



## జమ్మూకశ్మీర్ ఉగ్రదాడిలో 20మంది మృతి

- పదిమందికిపై టూరిస్ట్‌లకు బుల్లెట్ గాయాలయ్యాయి
- గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది
- సమ్మర్ సీజన్ కావడంతో మినీ స్విట్జర్లాండ్‌గా పేర్కొనే పహల్గాంలోని బైసరీన్ వ్యాలీ ప్రాంతాన్ని చూసేందుకు పర్యాటకులు పోటెత్తారు

## అందుకే వీఆర్వో వ్యవస్థ రద్దు చేశారు

- కేసీఆర్‌పై మంత్రి పొంగులేటి షాకింగ్ కామెంట్స్
- ఏదైనా చట్టం చేస్తే అది ప్రజలకు ఉపయోగపడాలి
- కేసీఆర్ గొప్పతనం, స్వార్థం కోసం నలుగురు వ్యక్తులు నాలుగు గోడల మధ్య కూర్చుని చేసిన చట్టం ధరణి
- ధరణి అమలు చేసే సమయంలో వంద రోజులు రిజిస్ట్రేషన్లు జరగలేదు
- భూ భారతి చట్టం అందరి ఆమోదయగ్యంతో చేశాం



యాదాద్రి

ఏదైనా చట్టం చేస్తే అది ప్రజలకు ఉపయోగపడాలి కానీ భారం కావద్దని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కేసీఆర్ గొప్పతనం, స్వార్థం కోసం నలుగురు వ్యక్తులు నాలుగు గోడల మధ్య కూర్చుని చేసిన చట్టం ధరణి అని ఆరోపించారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లాలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి - మిగతా3లో

# ట్రంప్ ఎఫెక్ట్... అమెరికాలో ఉద్యోగాలు ఫట్

**న్యూయార్క్ :** ఎవరు తవ్వుకున్న గోతిలో వారు పడతారు అనేది ఓ సామెత. కానీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌చే పట్టిన చర్యలు చూస్తుంటే.. ఈ సామెత ఆ దేశానికి సరిగ్గా సరిపోయేలా ఉంది. ప్రపంచంలో అమెరికాను నంబర్ వన్‌గా నిలపాలనే ప్రయత్నంలో ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు ఆ దేశంలోని ప్రజలు, ఉద్యోగులు, కంపెనీలకే ముప్పుగా మారుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార సుంకాలు ప్రపంచ వాణిజ్య వ్యవస్థను కుదిపేస్తున్నాయి. ఆటోమోటివ్, భారీ వాహన తయారీ రంగాలను అనిశ్చితిలోకి నెట్టాయి. ఈ నేపథ్యంలో, స్వీడన్‌కు చెందిన ప్రముఖ వాహన తయారీ సంస్థ వోల్వో గ్రూప్ అమెరికాలోని తన మూడు కర్మాగారాల్లో 550 నుంచి 800 ఉద్యోగాలను తొలగించాలని నిర్ణయించింది. మార్కెట్ అనిశ్చితి, ట్రక్కుల డిమాండ్ తగ్గుదల, మరియు సుంకాల వల్ల పెరిగిన ఉత్పత్తి ఖర్చులు ఈ నిర్ణయానికి ప్రధాన కారణాలుగా చెబుతున్నారు. వోల్వో గ్రూప్ ఈ ఉద్యోగ కోతలు అమెరికాలోని మూడు కీలక కర్మాగారాలను ప్రభావితం చేయనున్నాయి.



**పెన్సిల్వేనియా, మకుంగీ:** మాక్ ట్రక్స్ ప్లాంట్‌లో ఉద్యోగులు. వర్జీనియా, డబ్లిన్: వోల్వో సంస్థ యొక్క తయారీ యూనిట్. మేరీల్యాండ్, హేగర్స్?టన్: వోల్వో యొక్క మరో తయారీ సైట్. ఈ కర్మాగారాలు భారీ?డ్యూటీ ట్రక్కులు మరియు సంబంధిత ఆటోమోటివ్ ఉత్పత్తుల తయారీలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే, సుంకాల వల్ల పెరిగిన ముడి పదార్థాల ధరలు మరియు తగ్గిన ఫ్రైట్ డిమాండ్ ఈ యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నాయి.ట్రంప్ పరిపాలన విధించిన సుంకాలు ప్రపంచ సరఫరా గొలుసులను అస్తవ్యస్తం చేశాయి. ఉక్కు, అల్యూమినియం వంటి ముడి పదార్థాలపై అధిక సుంకాలు వోల్వో వంటి సంస్థలకు తయారీ ఖర్చులను పెంచాయి. అదనంగా, సరుకు రవాణా రంగంలో డిమాండ్ తగ్గడం, ఆర్థిక అనిశ్చితి, సంభావ్య నియంత్రణ మార్పులు కంపెనీలను కఠిన నిర్ణయాలు తీసుకునేలా ఒత్తిడి చేస్తున్నాయి. వోల్వో గ్రూప్ ప్రతినిధి ఒకరు, 'ప్రస్తుత మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ఉత్పత్తిని సర్దుబాటు చేయడం, దీర్ఘకాల పోటీతత్వాన్ని కాపాడుకోవడం కోసం ఈ చర్యలు అవసరం' అని వెల్లడించారు.అమెరికా ట్రక్కింగ్ పరిశ్రమఇటీవలి సంవత్సరాల్లో గణనీయమైన సవాళ్లను ఎదుర్కొంటోంది. ఫ్రైట్ రేట్లలో అస్థిరత, డిమాండ్ తగ్గుదల, సుంకాలతో పెరిగిన ఖర్చులు ఈ రంగంలోని సంస్థలను ఒత్తిడిలోకి నెట్టాయి. వోల్వో వంటి కంపెనీలు, ఉత్తర అమెరికాలో సుమారు 20 వేల మంది కార్మికులతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. కానీ మార్కెట్ బలహీనత వల్ల ఉత్పత్తి సామర్థ్యాన్ని తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పరిశ్రమ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ సుంకాలు దీర్ఘకాలంలో ఆటోమోటివ్ రంగంలో ఆవిష్కరణలను, పెట్టుబడులను కూడా ప్రభావితం చేయవచ్చు.వోల్వో గ్రూప్ ఉద్యోగ కోతలకు సంబంధించిన పూర్తి వివరాలను ఇంకా వెల్లడించనప్పటికీ, ప్రభావిత కార్మికులకు సెవరెన్స్ ప్యాకేజీలు, ఇతర ఆర్థిక సహాయం అందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. కంపెనీ ఈ కఠిన నిర్ణయాన్ని కార్మికులపై ప్రభావాన్ని తగ్గించే విధంగా అమలు చేయడానికి ప్రయత్నిస్తోందని తెలుస్తోంది. అయినప్ప టికీ, ఈ తొలగింపులు స్థానిక ఆర్థిక వ్యవస్థలపై, ముఖ్యంగా పెన్సిల్వేనియా, వర్జీనియా, మరియు మేరీల్యాండ్‌లోని సమాజాలపై ప్రతికూల ప్రభావం చూపవచ్చని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.ట్రంప్ సుంకాలు కేవలం వోల్వో గ్రూప్‌ను మాత్రమే కాకుండా, ఇతర అంతర్జాతీయ సంస్థలను కూడా ఒత్తిడిలోకి నెట్టాయి. ఈ సుంకాలు ప్రపంచ వాణిజ్యంలో అస్థిరతను పెంచడంతో పాటు, సరఫరా గొలుసులను దెబ్బతీశాయి. ఈ పరిస్థితి కొనసాగితే, ఇతర తయారీ సంస్థలు కూడా ఉత్పత్తి తగ్గింపు లేదా ఉద్యోగ కోతల వంటి చర్యలకు పాల్పడవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు

# 'మీరు విధులకు వెళ్లండి.. మీ జీతాలకు నేను గ్యారంటీ'

**కోల్ కతా:** పశ్చిమ బెంగాల్‌లో 2016 నుంచి పనిచేస్తున్న సుమారు 25 వేల మంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది నియామకాలను రద్దు చేస్తూ ఈనెల తొలి వారంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో వేల మంది రోడ్డున పడ్డారు. ఈ తీర్పును ఇప్పటికే ఖండించిన పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ.. మరోసారి ఉద్యోగాలు కోల్పోయిన వారికి భరోసా ఇచ్చారు. ' మీ ఉద్యోగాలకు, మీ జీతాలకు నేను గ్యారంటీ' అంటూ మద్దతుగా నిలిచారు. నిరసన చేపట్టిన టీచర్లను బుజ్జగించే యత్నం చేశారు. మిడ్నాపోర్ లో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన మమతా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ' ఎవరు నిజాయితీ పరులు, ఎవరు కాదు అనే విషయంలో మీకు ఆందోళన వద్దు. ఉద్యోగం ఉందా.. జీతాలు సరైన సమయానికి పడుతున్నాయా లేదా అనే విషయం గురించే ఆలోచించండి. టీచర్ల నియామకాల్లో పారదర్శకత సంబంధించి జాబితాను ప్రభుత్వం. కోర్టులు పరిశీలిస్తాయి,. మీ ఉద్యోగాలకు నేను గ్యారంటీ. తిరిగి స్కూళ్లకు వెళ్లి మీ విధులు నిర్వర్తించండి. ఈ విషయం గురించి గత రాత్రి నుంచి చాలాసార్లే మాట్లాడాను. నేను మీతో ఉన్నా' అని మమతా బెనర్జీ తెలిపారు. ఎవరైతే ఉద్యోగాలు కోల్పోయారో వారి తరపున రివ్యూ పిటిషన్ సుప్రీంకోర్టులో దాఖలు చేస్తామని, అప్పటివరకూ ప్రభుత్వంపై నమ్మకం ఉంచాలని మమత విజ్ఞప్తి చేశారు. కాగా, వెస్ట్ బెంగాల్‌లో 2016కు సంబంధించి ఉపాధ్యాయ నియామకాలను సుప్రీంకోర్టు రద్దు చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు 2024లో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును



సమర్థించింది. నియామకాల్లో భారీ అక్రమాలు, అవకతవకలకు పాల్పడిన పశ్చిమబెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్(డబ్ల్యూబీఎస్ఎస్‌సీ)కు అత్యున్నత న్యాయస్థానం తలంటింది. మొత్తం 25,753 మంది ఉపాధ్యాయులు, సిబ్బంది నియామకాల్లో అవకతవకలను, లోపాలను ఉద్దేశపూర్వకంగానే కప్పిపుచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ..మొత్తం నియామకాలు చెల్లవని తీర్పు వెలువరించింది. మళ్లీ నియామకాలు చేపట్టాలని మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌ల ధర్మాసనం ఆదేశించింది.

## ఒక్క పెళ్లి ఖర్చుతో ఒకే మండపంలో ఆరు పెళ్లిళ్లు..!



ఈ రోజుల్లో పెళ్లంటే లక్షల్లో ఖర్చవుతోంది. సామాన్యులు సైతం పెళ్లిళ్ల కోసం తమ తాహతుకు మించి ఖర్చు చేస్తున్నారు. ఇలాంటి తరుణంలో హర్యానాకు చెందిన ఓ కుటుంబం ఖర్చును తగ్గించుకునేందుకు వినూత్న ప్రయత్నం చేసింది. ఇద్దరు అన్నదమ్ములు తమ పిల్లలకు ఒకే వేదికపై ఒకే ఖర్చుతో పెళ్లిళ్లు చేశారు. వారి ప్రయత్నాన్ని అందరూ మెచ్చుకుంటున్నారు. ఇలాంటి పెళ్లిళ్ల వల్ల ఖర్చు తగ్గడమేగాక, కుటుంబంలో ఐక్యతాభావం పెరుగుతుందని ప్రశంసిస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే.. హర్యానాలోని హిసార్ జిల్లాకు చెందిన ఇద్దరు అన్నదమ్ములు తమ ఆరుగురు పిల్లలకు ఒకేసారి పెళ్లిళ్లు చేశారు. డబ్బులతోపాటు సమయాన్ని కూడా ఆదా చేసుకున్నారు. జిల్లాలోని గవార్ గ్రామంలో ఈ వివాహాలు జరిగాయి. గవార్ గ్రామానికి చెందిన రాజేష్ పూనియా, అమర్‌సింగ్ పూనియా అనే ఇద్దరు అన్నదమ్ములు తమ ఆరుగురు పిల్లలకు ఒకే వేదికపై రెండు రోజుల్లో పెళ్లిళ్లు జరిపించారు. ఏప్రిల్ 18, 19 తేదీల్లో ఈ వివాహాలు జరిగాయి. ఇద్దరు కుమారుల పెళ్లిళ్లను ఏప్రిల్ 18న, నలుగురు కుమార్తెల పెళ్లిళ్లను ఏప్రిల్ 19న జరిపించారు. వీళ్లంతా నాలుగు వేర్వేరు కుటుంబాలకు కోడళ్లు, అల్లుళ్లు అయ్యారు. కవిత (27), ప్రియాంక (26), సందీప్ (21) ముగ్గురూ రాజేష్ పూనియా పిల్లలు కాగా.. మోనికా (29), ప్రీతి (27), సంజయ్ (30) ముగ్గురూ అమర్‌సింగ్ పూనియా పిల్లలు. అమర్‌సింగ్ కుమార్తెలు మోనికా, ప్రీతి ఇద్దరూ సొంత అన్నదమ్ములను పెళ్లి చేసుకోగా, రాజేష్, అమర్‌సింగ్‌ల కుమారులు సంజయ్, సందీప్ ఇద్దరూ సొంత అక్కాచెల్లెళ్లను వివాహం చేసుకున్నారు. ఒక పెళ్లి ఖర్చుతో అందరి పెళ్లిళ్లు పూర్తయ్యాయి. మొత్తం నాలుగు ఊర్లలో ఈ పెళ్లిళ్లకు సంబంధించిన ఊరేగింపులు జరిగాయి. ఆరుగురి పెళ్లిళ్లు ఒకేసారి చేసిన అన్నదమ్ములను అంతా పొగడ్తల్లో ముంచెత్తుతున్నారు. అయితే పూనియా కుటుంబం చేసిన కార్యక్రమంపై గ్రామ వాసి రమేశ్ హవల్దార్ మీడియాతో మాట్లాడారు. 'మేము కూడా అలాగే చేస్తాం. కుటుంబాలు కలిసి వివాహం చేసుకోవడం ద్వారా డబ్బు ఆదా కావడమే కాకుండా, సమాజానికి సోదరభావ సందేశం ఇచ్చినట్లవుతుంది. ద్రవ్యోల్బణం, సమయాన్ని ఆదా చేయడానికి కలిసి నిర్ణయాలు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో సామాన్యులు సమాజానికి మంచి సందేశం ఇవ్వాలి' అని పేర్కొన్నారు.

## పార్లమెంటే సుప్రీం..
## ఉప రాష్ట్రపతి నోట మళ్లీ అదే తరహా వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** ఉప రాష్ట్రపతి, రాజ్య సభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగపరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే 'అల్టిమేట్ మాస్టర్స్' అని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర గవర్నర్ పంపిన బిల్లులకు రాష్ట్రపతి నిర్ణీత గడువులోపు సమ్మతి తెలపాలని సుప్రీంకోర్టు గడువు విధించడంపై ధన్‌ఖడ్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో.. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మరోసారి అదే తరహా వ్యాఖ్యలు చేశారు. "ఎన్నికైన ప్రజాప్రతినిధులు జవాబుదారీతనంగా ఉండాలి. అది ఎమర్జెన్సీ విధించిన ప్రధాని అయినా సరే!. ప్రజలకు రక్షణ కల్పించేందుకే ప్రజాస్వామ్యం. రాజ్యాంగపరమైన అంశాల్లో ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైనది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదు. కాబట్టి పార్లమెంటే సుప్రీం" అని అన్నారాయన. ఈ సందర్భంగా మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీ సమయం గురించి కూడా ధన్‌ఖడ్ ప్రస్తావించారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. ఇంతకు ముందు తాను చేసిన వ్యాఖ్యలపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. రాజ్యాంగ కార్యకర్తగా తాను మాట్లాడే ప్రతి మాట అత్యున్నత జాతీయ ప్రయోజనాలకు మార్గనిర్దేశం చేయబడుతుందని అన్నారు. అంతకు ముందు.. "రాష్ట్రపతికి గడువు నిర్దేశించేలా న్యాయవ్యవస్థ వ్యవహరించడం తగదు. ప్రజాస్వామ్యశక్తులపై అణుక్షిపణిని సుప్రీంకోర్టు ప్రయోగించరాదు. ఇప్పుడు.. శాసనాలు చేయగలిగే జడ్జీలు మనకు ఉన్నారు! కార్యనిర్వాహక విధులూ వారే నిర్వర్తించేస్తారు. సూపర్ పార్లమెంటులా వ్యవహరిస్తారు. వారికి మాత్రం ఎలాంటి జవాబుదారీతనం ఉండదు. ఎందుకంటే దేశ చట్టాలు వారికి వర్తించవు" అని ఢిల్లీ హైకోర్టు జడ్జి నోట్ల కట్టల వ్యవహారాన్ని సుప్రీం కోర్టు రాష్ట్రపతికి బిల్లుల విషయంలో గడువు విధించడానికి ముడిపెడుతూ ధన్‌ఖడ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఓ సీనియర్ న్యాయవాది, పైగా ఉప రాష్ట్రపతి హోదాలో ఉండి ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని ప్రతిపక్షాలు సహా మేధో వర్గం తీవ్రంగా తప్పుబట్టింది. మరోవైపు.. బీజేపీ నేతలు సహా ధన్‌ఖడ్ చేసిన వ్యాఖ్యలపై పరోక్షంగా సుప్రీం కోర్టు స్పందించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తాము కార్యనిర్వాహక వ్యవస్థలో జోక్యం చేసుకుంటున్నామనే ఆరోపణలు ఎదుర్కొంటున్నామని, ఇలాంటి పరిస్థితుల్లో రాష్ట్రపతికి ఆదేశాలు ఇవ్వాలా? అని బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన విధించాలని దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం వ్యాఖ్యలు చేసింది.

## జమ్మూకశ్మీర్ ఉగ్రదాడిలో 20మంది మృతి



**జమ్మూ కశ్మీర్:** జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రవాదులు పేట్రగిపోయారు. అనంత్‌నాగ్ జిల్లా పహెల్ గామ్‌లో ఆర్మీ దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు టూరిస్టులపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల దాడిలో 20మంది టూరిస్టులు మరణించారు. పదిమందికిపై టూరిస్ట్‌లకు బుల్లెట్ గాయాలయ్యాయి. గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. సమ్మర్ సీజన్ కావడంతో మినీ స్విట్జర్లాండ్‌గా పేర్కొనే పహల్గాంలోని బైసరీన్ వ్యాలీ ప్రాంతాన్ని చూసేందుకు పర్యాటకులు పోటెత్తారు. అయితే, ఈ బైసరీన్ వ్యాలీని సందర్శించాలంటే కాలినడకన లేదంటే గుర్రాలమీద చేరాల్సి ఉంటుంది. దీన్నే అదునుగా భావించిన ముష్కరులు పర్యాటకులే లక్ష్యంగా కాల్పులు జరిపారు. ముష్కరుల కాల్పులపై అప్రమత్తమైన భారత భద్రతాబలగాలు కూంబింగ్ ముమ్మరం చేశాయి. పర్యాటకులపై దాడి చేసింది తామేనని టీఆర్ఎఫ్ ప్రకటించింది.

**ప్రధాని మోదీ ఆరా**


కాల్పుల ఘటనపై కేంద్రం అప్రమత్తమైంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అధ్యక్షతన ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించింది. మరోవైపు జమ్మూకశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడిని దుబాయ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోదీ ఖండించారు. కాల్పుల ఘటనపై అమిత్‌షాతో మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఫోన్‌లోనే పరిస్థితులను అమిత్‌షా వివరించారు. అయితే ఘటనాస్థలికి వెళ్లాలని అమిత్‌షాకు సూచించారు.

## ఉగ్రవాదుల దష్టపన్నాగం ఎన్నటికీ నెరవేరదు



**న్యూఢిల్లీ:** టూరిస్టులే లక్ష్యంగా జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం లో జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ దురాగతానికి పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతామని, ఎవరినీ విడిచిపెట్టే ప్రసకే లేదని అన్నారు. ఉగ్రవాదంపై పోరాటానికి భారత్ కృతనిశ్చయాన్ని ఇలాంటి దుష్టశక్తుల పన్నాగాలు నీరుగార్చలేవని అన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపారు. బాధితులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. దీనికి ముందు, సౌదీ పర్యటనలో ఉన్న మోదీ పహల్గాం ఘటనపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షాకు ఫోన్ చేశారు. దాడి ఘటన గురించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తక్షణమే ఘటనా స్థలానికి వెళ్లి భద్రతా పరిస్థితిని సమీక్షించాలని చెప్పారు.

## ఉపరాష్ట్రపతి ధన్ ఖడ్ వ్యాఖ్యలకు
## కపిల్ సిబాల్ కౌంటర్!



**న్యూఢిల్లీ:** పార్లమెంటే సుప్రీం అంటూ ఉప రాష్ట్రపతి, రాజ్య సభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్, ఎంపీ కపిల్ సిబాల్ పరోక్షంగా కౌంటరిచ్చారు. ఇక్కడ పార్లమెంట్ సుప్రిమా.. లేక కార్యనిర్వాహక శాఖ సుప్రిమా అనేది ప్రశ్నే కాదని, కేవలం రాజ్యాంగం మాత్రమే ఇక్కడ సుప్రీం అంటూ సిబాల్ తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా కపిల్ సిబాల్ స్పందించారు. భారతదేశంలో చట్టాన్ని ఎలా అర్థం చేసుకుంటందనే దానికి కపిల్ సిబాల్ వివరణ ఇచ్చారు. ' పార్లమెంట్, కార్యనిర్వహాక శాఖ సుప్రీం కాదు.. రాజ్యాంగమే మన దేశంలో సుప్రీం. ఇప్పటివరకూ దేశం చట్టాన్ని ఇలానే అర్థం చేసుకుంది' అని స్పష్టం చేశారు. కాగా, రాజ్యాంగపరమైన అంశాల్లో ఎన్నికైన ప్రజాప్రతినిధులే 'అల్టిమేట్ మాస్టర్స్' అని జగదీప్ ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. . రాష్ట్ర గవర్నర్ పంపిన బిల్లులకు రాష్ట్రపతి నిర్ణీత గడువులోపు సమ్మతి తెలపాలని సుప్రీంకోర్టు గడువు విధించడంపై ధన్‌ఖడ్ తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసిన ధన్ ఖడ్.. మంగళవారం ఢిల్లీ యూనివర్సిటీలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మరోసారి అదే తరహా వ్యాఖ్యలు చేశారు "ఎన్నికైన ప్రజాప్రతినిధులు జవాబుదారీతనంగా ఉండాలి. అది ఎమర్జెన్సీ విధించిన ప్రధాని అయినా సరే!. ప్రజలకు రక్షణ కల్పించేందుకే ప్రజాస్వామ్యం. రాజ్యాంగపరమైన అంశాల్లో ప్రజాప్రతినిధులే అల్టిమేట్ మాస్టర్స్. పార్లమెంట్ కంటే అత్యుత్తమమైనది ఉందని రాజ్యాంగంలో ఎక్కడా లేదు. కాబట్టి పార్లమెంటే సుప్రీం అని పేర్కొ?న్నారు.

## ఉగ్ర హంతకులను వదిలిపెట్టే ప్రసక్తే లేదు




**న్యూఢిల్లీ:** జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడి ఘటనను కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఖండించారు. ఈ ఘతుకానికి పాల్పడిన వారు తీవ్ర పరిణామాలను చవిచూస్తున్నారని, ఎవరినీ విడిచిపెట్టే ప్రసక్తి లేదని చెప్పారు. భద్రతా పరిస్థితిని సమీక్షించేందుకు శ్రీనగర్ వెళ్తున్నట్టు చెప్పారు. "పహల్గాంలో టూరిస్టులపై ఉగ్రదాడి తీవ్రంగా బాధించింది. ఇందులో పాల్గొన్న వారికి విడిచిపెట్టే ప్రసక్తి లేదు. నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఘటన గురించి ప్రధానమంత్రి మోదీకి వివరించారు. సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం జరిపాను. అత్యవసర భద్రతా సమీక్ష కోసం శ్రీనగర్ వెళ్తున్నాను" అని అమిత్‌షా ఒక ట్వీట్‌లో తెలిపారు.

**రాజ్‌నాథ్ సింగ్ స్పందన**

హహల్గాంలో ఉగ్రదాడి ఘటన తనను తీవ్ర ఆవేదనకు గురించేసిందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. అమాయక పౌరులపై దాడి పిరికిపందల చర్య అని అన్నారు. బాధిత కుటుంబాలను తలుచుకుంటే ఆవేదన కలుగుతోందన్నారు. వారి క్షేమం కోసం ప్రార్థిస్తున్నట్టు చెప్పారు.

# 'ఎస్ఐడీ' పేరుతో వాట్సాప్ గ్రూప్


**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో మరో కొత్త దందా ఊపందుకుంది. ఓవైపు హైదరాబాద్‌ను డ్రగ్స్ ఫ్రీ సిటీగా మార్చేందుకు.. మాదకద్రవ్యాల సరఫరాపై ప్రభుత్వం, పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నప్పటికీ.. కేటుగాళ్లు మాత్రం కొత్త కొత్త మార్గాలు వెతుక్కుంటున్నారు. తాజాగా.. నగరంలో పెద్ద ఎత్తున నిషేధిత ఈ-సిగరెట్లను విక్రయిస్తున్న వ్యవహారం వెలుగులోకి వచ్చింది. సాదిక్ అలాని, అనిల్ అలాని అనే ఇద్దరు సోదరులు 'ఎస్ఐడీ' పేరుతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి, దాని ద్వారా ఈ దందాను గుట్టుగా సాగిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. ఈ ముఠా ఏకంగా 500 మందికి పైగా సభ్యులను ఈ గ్రూప్‌లో చేర్చి.. గుట్టుచప్పుడు కాకుండా తమ దందాను కొనసాగిస్తున్నట్టు బయటపడింది. గత కొన్ని రోజులుగా.. ఈ ముఠా కార్యకలాపాలపై నిఘా ఉంచిన పోలీసులు.. కొత్త స్టాక్ తెప్పించినప్పుడల్లా వాట్సాప్ గ్రూప్‌లో ప్రకటనలు పెట్టేవారని గుర్తించారు. కొనుగోలుదారులు నేరుగా వారికి కాకుండా.. వారి కుటుంబ సభ్యుల ఖాతాలకు యూపీఐ, వాలెట్, బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ల ద్వారా డబ్బులు పంపేవారు. ఈ వ్యవహారంలో న్యూఢిల్లీకి చెందిన అమిత్, ముంబైకి చెందిన వసీం అనే వ్యక్తులు ప్రధాన సరఫరాదారులుగా వ్యవహరిస్తున్నారని తేలింది. పెద్ద మొత్తంలో నగదు లావాదేవీల కోసం హవాలా మార్గాలను కూడా ఉపయోగించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. డెలివరీ కోసం ఆధునిక పద్ధతులను అనుసరిస్తూ.. ర్యాపిడో, ఉబర్ వంటి రైడ్ షేరింగ్ సర్వీసులతో పాటు డీటీడీసీ కొరియర్ ద్వారా ఈ-సిగరెట్లను సరఫరా చేస్తున్నట్టు తేలింది. ఈ ముఠాకు ఖాతాదారులుగా ఉన్న 13 మంది విద్యార్థులను పోలీసులు గుర్తించగా.. ట్రాన్సాక్షన్ల ఆధారంగా 400 మందికి పైగా వినియోగదారులను గుర్తించే పనిలో పడ్డారు. పోలీసులు దాడి చేసి 7 కాటన్ బాక్సుల్లో ఉన్న 1217 పీస్ల ఈ-సిగరెట్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.25 లక్షలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అంతేకాకుండా.. నిందితుల వద్ద నుంచి భారీగా విదేశీ కరెన్సీని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 18,440,225 అమెరికన్ డాలర్లు, 100 కెనడియన్ డాలర్లు ఉన్నట్టు తెలిపారు. రాష్ట్రంలో డ్రగ్స్ నియంత్రణకు రేవంత్ రెడ్డి



ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ డ్రగ్స్ కంట్రోల్ బ్యూరో (టీజీ న్యాబ్)కు ప్రత్యేక అధికారాలు ఇవ్వటంతో పాటు.. అవసరమైన సిబ్బంది, అత్యాధునిక వాహనాలను సమకూర్చింది. దీని ఫలితంగా టీజీ న్యాబ్ అధికారులు నగరంలోకి వివిధ మార్గాల ద్వారా మాదకద్రవ్యాలు ప్రవేశిస్తున్న సమాచారాన్ని ముందే పసిగట్టి, నిందితులను పట్టుకుంటున్నారు. ఈ-సిగరెట్ అనేది సాధారణ సిగరెట్ లేదా పెన్ను ఆకారంలో ఉండే ఒక ఎలక్ట్రానిక్ పరికరం. ఇందులో పొగాకు ఉండదు. అయితే, వివిధ రకాల ఫ్లేవర్లతో కూడిన నికోటిన్ ద్రావకాన్ని ఉపయోగిస్తారు. వైద్య నిపుణులు హెచ్చరిస్తున్న ప్రకారం.. ఈ ద్రావకంలో వినియోగించే రసాయనాలు ఆరోగ్యానికి అత్యంత హానికరం. ఈ-సిగరెట్ తాగే సమయంలో, నికోటిన్ ద్రావకం వేడి చేయబడి పొగ రూపంలో ఊపిరితిత్తుల్లోకి చేరుతుంది. ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) ప్రకటించిన ప్రకారం.. ఈ-సిగరెట్ల వినియోగం వల్ల క్యాన్సర్, ఊపిరితిత్తుల వ్యాధులు రావడంతో పాటు డీఎన్ఏ దెబ్బతినే ప్రమాదం ఉంది. అంతేకాకుండా, మెదడు పనితీరు మందగించడం, కండరాల సంబంధిత సమస్యలు కూడా వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో, ఈ-సిగరెట్ల వ్యాప్తిని అరికట్టడానికి పోలీసులు మరింత కఠిన చర్యలు తీసుకుంటున్నారు.

# నిద్రపోతున్న నిఘా
# సెక్రటేరియెట్‌లో నకిలీ ఉద్యోగులు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో నకిలీ ఉద్యోగుల చొరబాటు కలకల సృష్టిస్తోంది. తాజా వెలుగులోకి వచ్చిన నకిలీ ఉద్యోగుల వ్యవహారం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తీవ్రంగా కలవరపెడుతోంది. గతంలోనూ సచివాలయంలో భద్రతా లోపాలపై పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో.. ఈ తాజా ఘటన అధికారులను మరింత ఆందోళన కలిగిస్తోంది. దీంతో.. సచివాలయం యొక్క సమగ్ర భద్రతా వ్యవస్థపై ప్రభుత్వం లోతుగా దృష్టి సారించింది. ముఖ్యంగా ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంఓ) ప్రవేశ, నిష్క్రమణ మార్గాల్లో నిఘా ఏర్పాట్లపై సాధారణ పరిపాలన శాఖ (జీఏడీ) అత్యంత నిశితంగా పరిశీలించింది. గతంలో గుర్తు తెలియని వ్యక్తులు సచివాలయంలోకి చొరబడటం, కీలకమైన సమాచారం లీక్ కావడం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ఈ నేపథ్యంలో.. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి తరచూ రాకపోకలు సాగించే కీలకమైన మార్గాల్లో సీసీ కెమెరాలు లేకపోవడం జీఏడీ అధికారుల ఆగ్రహానికి కారణమైంది. భద్రతా బాధ్యతలు నిర్వర్తిస్తున్న ప్రత్యేక రక్షణ దళం (ఎస్పీఎఫ్) యొక్క నిర్లక్ష్యంపై వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ప్రస్తుతం సచివాలయంలో 246 సీసీ కెమెరాలు పనిచేస్తుండగా.. భద్రతా లోపాలను పూడ్చేందుకు మరో 30 కెమెరాలు ఏర్పాటు చేసేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. ముఖ్యమంత్రి రాకపోకల మార్గాలతో పాటు, అత్యంత కీలకమైన ఆరో అంతస్తులో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం అత్యున్నత స్థాయిలో నిర్ణయం తీసుకుంది. ఇకపై, సాధారణ ప్రజలు లోపలికి అనుమతించబడే సౌత్ ఈస్ట్ గేటుతో పాటు, అంతర్గత ప్రవేశ ద్వారాల వద్ద కూడా మరింత కఠినమైన, సమగ్రమైన తనిఖీలు నిర్వహించనున్నారు. ప్రస్తుతం సచివాలయంలో ఎస్పీఎఫ్ రెండు-అంచెల భద్రతా వలయాన్ని పర్యవేక్షిస్తున్నప్పటికీ..



నకిలీ ఉద్యోగుల చొరబాటు, గతంలో జరిగిన భద్రతా ఉల్లంఘనల నేపథ్యంలో ఈ భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు త్వరలోనే ఉన్నతాధికారుల నుంచి స్పష్టమైన ఆదేశాలు వెలువడే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి యొక్క భద్రతా విషయంలో ఎలాంటి చిన్నపాటి అలసత్వాన్ని కూడా సహించేది లేదని ప్రభుత్వం స్పష్టమైన సంకేతాలు పంపుతోంది. ఈ పరిణామాలు సచివాలయంలో సమూలమైన భద్రతా పునర్వ్యవస్థీకరణకు దారితీసే అవకాశం ఉంది. గతంలోని అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వం మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందిఫిబ్రవరిలోనూ ఒక వ్యక్తి తహసీల్దార్ నకిలీ ఐడీ కార్డుతో సెక్రటేరియట్‌లోకి ప్రవేశించి పట్టుబడ్డాడు. అంతకు కొద్ది రోజుల ముందే మరొక వ్యక్తి రెవెన్యూ శాఖ ఉద్యోగిగా నకిలీ ఐడీతో లోపలికి వెళ్లాడు. మరోవైపు... సెక్రటేరియట్ పైభాగంలో డ్రోన్ ఎగురవేస్తున్న ఇద్దరు వ్యక్తులను భద్రతా సిబ్బంది పట్టుకున్నారు. తాజాగా.. ఒక వ్యక్తి తన వ్యక్తిగత వాహనంపై ప్రభుత్వ వాహన స్టిక్కర్‌ను ఉపయోగించి సెక్రటేరియట్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తూ పట్టుబడ్డాడు. అతనికి సచివాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగి సహాయం చేసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు.

# కొంప ముంచిన అకాల వర్షాలు

**హైదరాబాద్ :** ఆరుగాలం కష్టమంతా వృధా అయింది. రాత్రింబవళ్లు పడిన శ్రమంతా నీటిపాలైంది. అకాల వర్షం అన్నదాతలకు అపార నష్టాన్ని మిగిల్చింది. వరణుడి ప్రకోపం.. రైతులకు తీరని శోకాన్ని కలిగించింది. తెలుగు రాష్ట్రాల్లో ఓవైపు భానుడి భగభగలతో ప్రజలు ఉక్కపోతకు గురవుతుంటే.. మరోవైపు ఈదురుగాలతో కూడిన వడగళ్ల వర్షాలు రైతుల్ని దెబ్బతీస్తున్నాయి. ఆరుగాలం శ్రమించి పండించిన పంట పనికి రాకుండా పోవడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. నాగర్ కర్నూల్ జిల్లాలో మామిడి రైతులను అకాల వర్షాలు కోలుకోలేని దెబ్బ తీశాయి. అచ్చంపేట మండలం లింగోటంలో మామిడి కాయలు రాలిపోయాయి. పంట చేతికొచ్చే సమయంలో కాయలన్నీ నేలరాలడంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సి వచ్చింది. మరోవైపు కోతకు వచ్చిన వరి నేలవాలగా, కల్లాల్లో ఆరబోసిన వడ్లు తడిసి ముద్దయ్యాయి. అప్పులు చేసి పంటకు



పెట్టుబడిగా పెడితే.. కనీసం పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని రైతన్నలు వాపోతున్నారు. వరంగల్, ములుగు, మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, హనుమకొండ జిల్లాల్లో అకాల వర్ష బీభత్సంతో ఊహించని నష్టం వాటిల్లింది. పంట మొత్తం వర్షార్పణమైంది. వరి, మామిడి, మొక్కజొన్న, మిర్చి పంటలు నీటిపాలయ్యాయి. కళ్లెదుటే ధాన్యం నీళ్లలో కొట్టుకుపోవడంతో కర్షకులు కన్నీటిపర్యంతమయ్యారు. సుమారు 21 వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ప్రాథమిక అంచనాలు చేశారు. ఆరబోసిన ధాన్యం తడవడంతో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పరిశీలించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. వికారాబాద్ జిల్లా పరిగిలో ఈదురు గాలులతో వర్షం బీభత్సం సృష్టించింది. పలు చోట్ల భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో జనాలు భయాందోళనకు గురయ్యారు. ఈదురు గాలుల ధాటికి పలు చోట్ల ఇళ్ల పైకప్పులు ఎగిరిపడ్డాయి. కర్నూలు జిల్లాలో పిడుగుపాట్లు కలకలం రేపాయి. ముగ్గురు మృతి చెందారు. వేరువేరు చోట్ల జరిగిన ఈ ప్రమాదాల్లో స్థానికంగా విషాదం నెలకొంది. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ఇద్దరు.., ఆలూరు నియోజకవర్గంలో మరొకరు మృతి చెందారు.

## అందుకే వీఆర్వో వ్యవస్థ రద్దు చేశారు

-మొదటిపేజీ తరువాయి

పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. ధరణి అమలు చేసే సమయంలో వంద రోజులు రిజిస్ట్రేషన్లు జరగలేదని అన్నారు. భూ భారతి చట్టం అందరి ఆమోదయగ్యంతో చేశామని చెప్పారు. మే ఒకటి తేదీ నుంచి 28 జిల్లాల్లో జిల్లాకొక్క మండలంలో పైలట్ ప్రాజక్టు అమలు చేస్తామని అన్నారు. కేసీఆర్ చెప్పిన పనులు చేయలేదని అర్ధరాత్రి వీఆర్వో వ్యవస్థ రద్దు చేశారని ఆరోపించారు. అధికారులు అధికార దుర్వినియోగం చేస్తే చర్యలు తప్పవని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు.

## రేవంత్ రెడ్డి సీఎం పదవికి రాజీనామా చేయాలి

-మొదటిపేజీ తరువాయి

నిర్ధారించిన సంగతి తెలిసిందే. ఇవాళ నందినగర్‌లో కేటీఆర్ నివాసంలో ఆయనను లగచర్ల బాధితులు కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. లగచర్లలో ఎక్స్ట్రాలు చేసి ప్రజలను చిత్ర హింసలు పెట్టి, ఆడపిల్లల మీద అఘాయిత్యాలకు పాల్పడ్డ పోలీస్ అధికారులను డిస్మిస్ చేయాలని నేను రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను అని తెలిపారు. భూసేకరణ కూడా చట్ట విరుద్ధంగా జరిగిందని ఎన్‌హెచ్‌ఆర్సీ చెప్పింది. దొంగచాటుగా భూసేకరణ చేయడం ఆపకపోతే కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్ అవుతుంది అని కేటీఆర్ పేర్కొన్నారు. లగచర్ల రైతులను పోలీసులు చిత్రహింసలు పెట్టి, దారుణంగా కొట్టారని ఎన్‌హెచ్‌ఆర్సీ రిపోర్ట్‌లో చెప్పారు. సొంత నియోజకవర్గ రైతులను దారుణంగా కొట్టించిన రేవంత్ రెడ్డికి సిగ్గు, ఇజ్జత్ ఉంటే ఈపాటికి రాజీనామా చేయాలి. కానీ రేవంత్ రెడ్డికి ఇజ్జత్ లేదు. పోలీసులు తమపై లైంగిక దాడి చేశారని లగచర్ల మహిళలు ఎన్‌హెచ్‌ఆర్సీ బృందానికి తెలిపారు. రాత్రిపూట గ్రామంపై పోలీసులు దాడి చేసి మహిళల తొడలపై దారుణంగా కొట్టి, కొట్టినట్టు జడ్జి ముందు చెప్తే ఇంకా దారుణంగా కొడతామని బెదిరించారని గిరిజన మహిళలు ఎన్‌హెచ్‌ఆర్సీ వాళ్లకు చెప్పారని కేటీఆర్ తెలిపారు.

## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

-మొదటిపేజీ తరువాయి

కావడంతో ఇవాళ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫలితాలు విడుదల చేశారు. గతం కన్నా మెరుగైనా ఫలితాలు వచ్చాయని.. తెలంగాణ ఫలితాల్లో ఈసారి కూడా బాలికలదే పైచేయిగా నిలిచిందని మంత్రి భట్టి తెలిపారు. పాసైన విద్యార్థులకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారయన్నారు.
ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 66.89 శాతం, ఇంటర్ సెకండర్ ఇయర్‌లో 71.37 శాతం ఉత్తీర్ణత సాధించారు. మే 22 నుంచి అడ్వాన?్సడ్ పరీక్షలు ఉండనున్నాయి. రీకౌంటింగ్, వెరిఫికేషన్‌కు వారం గడువు ఇచ్చింది ఇంటర్ బోర్డు.

## మీ లేఖను చారిత్రక నగరంలో చదివాను

-మొదటిపేజీ తరువాయి

భవిష్యత్తులో మరెవరికీ ఇలాంటి అన్యాయం జరగకుండా ఈ కొత్త చట్టం దోహదపడాలని ఆయన ఆకాంక్షించారు. ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ లేఖను ఎక్స్ వేదికగా పంచుకుని, తాను చారిత్రక హిరోషిమా నగరంలో ఉన్నానని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విగ్రహాన్ని సందర్శించే సమయంలో రాహుల్ గాంధీ లేఖను చదివానని తెలిపారు. రాహుల్ గాంధీ స్ఫూర్తిదాయకమైన పిలుపు తనను బలంగా తాకిందని, గర్వించదగిన భవిష్యత్తును రూపొందించడంలో ఆయన ఆలోచనలు, భావాల స్ఫూర్తితో ముందుకు వెళతామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దళిత విద్యార్థులకు విద్యాసంస్థల్లో వివక్ష ఎదురవకుండా రోహిత్ వేముల చట్టాన్ని తీసుకురావాలని రాహుల్ గాంధీ ఇటీవల కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు, నిన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్విందర్ సింగ్ సుక్కులకు సూచించారు.

## అంతకు మించితే బిల్ కట్!

-మొదటిపేజీ తరువాయి

ఆందోళన చెందగా, సొంత స్థలం ఉందనే నిర్మాణం చేపట్టాము తప్పితే, తాము ధనికులం కాదని వాపోయారు. అవగాహన లేక తప్పిదం చేశామని, నిబంధనలు తెలిసి ఉంటే నిర్ణీత స్థలంలోనే ఇంటి నిర్మాణం చేపట్టే వారమని ఆవేదన వ్యక్తం చేశారు.

**47 మందికి రూ.లక్ష చొప్పున చెల్లింపు**

నల్గొండ జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన మండలానికి ఒక గ్రామం చొప్పున మొత్తం 31 గ్రామాల్లో 1906 ఇళ్లను పథకం కింద మంజూరు చేసి లబ్ధిదారులను ఎంపిక చేశారు. అయితే వీరిలో పునాది స్థాయి వరకు నిర్మాణం చేసిన 47 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికీ రూ.లక్ష చొప్పున మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించింది. దాదాపు 20 మంది అనుమతుల కంటే ఎక్కువ స్థలంలో నిర్మించారని బిల్లులు నిలిపివేసినట్లు తెలిసింది. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపికైన వారు కేవలం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలోనే ఇంటి నిర్మాణం చేపట్టాలని అధికారులు సూచించారు.

## భర్తలను చంపేస్తున్నారు
## మహిళలకు ఏమైంది

**హైదరాబాద్ :** ఈ మధ్య తెలుగు రాష్ట్రాలతో పాటు.. దేశవ్యాప్తంగా కొందరు పురుషులు వారి భార్యలకు బలయ్యారు. అయితే భార్యల చేతిలో.. లేకపోతే కాంట్రాక్ట్ కిల్లర్స్ చేతిలో భర్తలు చనిపోయారు. కొందరు ప్రాణాలతో భయటపడి.. పోలీసులను ఆశ్రయించారు. అయితే.. అసలు భార్యాభర్తలు చంపుకునే వరకు ఎందుకు వెళున్నారు. 10 ముఖ్యమైన అంశాలు..అక్రమ సంబంధాలు.. భార్యకు వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడటం, ఆ సంబంధానికి భర్త అడ్డుగా ఉండటంతో అతన్ని చంపడానికి ప్రేరేపించవచ్చు. ఇటీవల వరంగల్‌లో వైద్యుడిపై దాడి, అతను చనిపోవడం ఇందుకు ఉదాహరణ. గృహ హింస.. భర్త నుండి భార్య నిరంతరం శారీరక, మానసిక లేదా లైంగిక హింసను ఎదుర్కొంటుంటే.. విసిగిపోయి ప్రాణాపాయ స్థితిలో ఆమె భర్తను చంపే అవకాశం ఉం. ఆర్థిక సమస్యలు.. తీవ్రమైన ఆర్థికఇబ్బందులు, భర్త బాధ్యతారాహిత్యం లేదా ఇతర ఆర్థిక కారణాల వల్ల భార్య భర్తను చంపడానికి పాల్పడవచ్చు. వంశపారంపర్య వివాదాలు.. కుటుంబ ఆస్తులు లేదా ఇతర వంశపారంపర్య విషయాలలో తలెత్తే ఘర్షణలు హత్యకు దారితీయవచ్చు. ఇందుకు ఉదాహరణ.. కర్ణాటక మాజీ డీజీపీ ఉదంతం. మానసిక సమస్యలు.. భార్య తీవ్రమైన మానసిక రుగ్మతలతో బాధపడుతుంటే.. ఆమె ఏమి చేస్తుందో తెలియని స్థితిలో భర్తను చంపే అవకాశం ఉంది. ఇలాంటి ఘటనలు ఏపీలో కొన్ని జరిగాయి. ఆస్తి, డబ్బు.. భర్త ఆస్తిని లేదా డబ్బును పొందాలనే దురుద్దేశంతో భార్య అతన్ని చంపవచ్చు. గతేడాది హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారిని అతని భార్య వేరే సాయంతో కర్ణాటకలో హత్య చేసింది. డబ్బులు కోసం చంపినట్టు విచారణలో వెల్లడైంది. దూషణ, వేధింపులు.. భర్త నిరంతరం దూషించడం, అవమానించడం లేదా వేధించడం వంటి కారణాల వల్ల భార్య తీవ్రమైన ఆగ్రహానికి లోనై హత్య చేయవచ్చు. బలవంతపు వివాహం.. ఇష్టంలేని వ్యక్తితో బలవంతంగా వివాహం చేయడం వల్ల ఏర్పడే అసంతృప్తి, ద్వేషం హత్యకు దారితీయవచ్చు. అప్పుడు పెళ్లి చేసుకున్న యువతి లేదా మహిళ.. తన భర్తను చంపేవరకు వెళ్లవచ్చు. ఇలాంటి ఘటనలు కూడా గతంలో జరిగాయి. ఇటీవలి కొన్ని సంఘటనలు ఈ సమస్య యొక్క తీవ్రతను తెలియజేస్తున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో ఒక మహిళ తన ప్రియుడితో కలిసి భర్తను చంపి, అతని శరీరాన్ని ముక్కలుగా నరికి ట్రాలీ బ్యాగ్‌లో దాచిపెట్టింది. వివాహం జరిగిన రెండు వారాలకే ఒక మహిళ తన ప్రియుడితో కలిసి భర్తను చంపడానికి కాంట్రాక్ట్ కిల్లర్‌ను నియమించింది. ఇలాంటి సంఘటనలు భార్యలు భర్తలను చంపడానికి గల సంక్లిష్టమైన కారణాలను వెలుగులోకి తెస్తున్నాయి.

## ఐపీఎస్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్.

**హైదరాబాద్ :** సినీయర్ ఐపిఎస్ అధికారి సీఎస్ఆర్ అంజనేయులు ను మంగళవారం ఉదయం పోలీసులు అరెస్టు చేసారు. అయన వైసీపీ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ గా ఉన్నారు. మంగళవారం ఉదయం ఏపీ సీఐడీ అధికారులు హైదరాబాద్ లో అదుపులోకి తీసుకున్నారు.

# ఘనంగా మండల విద్యాధికారి అంజయ్య పదవీ విరమణ





పాల్గొని అభినందించిన పలువురు ప్రముఖులు

**అందోల్,ఏప్రిల్22(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల విద్యాధికారి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంఈఓ వి.అంజయ్య మంగళ వారం పదవీ విరమణ చేశారు.ఈ సందర్భంగా పదవీ విరమణ అభినందన సభను ఏర్పాటు చేసి జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు ఉపాధ్యాయ అనుబంధ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు జిల్లాలోని పలు మండలాల విద్యాధికారులు నాయకులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని మండల విద్యాధికారి వి.అంజయ్య-వరలక్ష్మి దంపతులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ. ఎల్లప్పుడూ కూడా పాఠశాలలో విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా వారికి కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలని తమ దృష్టికి తీసుకువచ్చి,వాటిని సాధించే వరకు ఉరుకునేవాడు కాదని అన్నారు. ఎల్లప్పుడూ విద్యార్థుల భవిష్యత్తు కోసమే పరితపించే వాడని తెలిపారు. పలువురు నాయకులు మాట్లాడుతూ. వి.అంజయ్య చిన్న పెద్ద అని తేడా లేకుండా అందరినీ నవ్వుతూ పలకరిస్తూ కలుపుగోలుగా ఉంటాడని తెలిపారు. పలువురు ఉపాధ్యాయ అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడుతూ. అంజయ్య ఏ పాఠశాలలకు బదిలీపై వెళ్లినా అక్కడి వాతావరణాన్ని అర్థం చేసుకుని పిల్లల భవిష్యత్తు కొరకు పాటు పడేవాడని,గతంలో కూడా వెనుకబడిన ప్రాంతం అయిన కంగ్టిలో చాలా కాలం అక్కడ ఉపాధ్యాయునిగా ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి విద్యార్థులు బాగా చదువుతున్నారా లేదా,ఉపాధ్యాయులు విద్యాబోధన చేస్తున్నారా అని స్వయంగా పరిశీలించి నూటికి నూరు శాతం అందరూ విద్యార్థులు ఉతీర్ణత సాధించే విధంగా తన వంతు కృషి చేసేవాడని కొనియాడారు.పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ..తన మాట ఒక్కొక్కసారి కొంచెం కటువుగా ఉన్న మనసు మాత్రం వెన్నల ఉంటుందని తెలుపుతూ తన జీవితంలో చాలా సమయం విద్యాకై,విద్యార్థుల భవిష్యత్తుకై కేటాయించి,తన కుటుంబానికి తక్కువ సమయం కేటాయించేవాడని వారి కుటుంబ సభ్యులు కూడా అర్థం చేసుకుని తనకు ఎంతో సపోర్ట్ చేసేవారని,ఇప్పటికైనా కుటుంబంతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. బంధుమిత్రులు శ్రేయోభిలాషులు మండల విద్యాధికారి వి.అంజయ్యతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా విద్యాధికారి వి.అంజయ్య మాట్లాడుతూ..తన పదవీ విరమణ అభినందన సభకు విచ్చేసిన ప్రతిఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అలాగే పదవీ విరమణ అభినందన సభను విజయవంతం కావడానికి కృషి చేసిన జర్నల్ శేఖర్,మక్షుద్ మియా,మాజీ సర్పంచ్ నవీన్ ఇటికెపల్లి తాజా మాజీ ఎంపీటీసీ పండరి రాయికోడ్ మండలం ముదిరాజ్ సంగం అధ్యక్షులు రాజుముదిరాజ్ మాజీ సర్పంచ్ లక్ష్మణ్ నాగ్వర్ ప్రవీణ్,ప్రవీణ్ పటేల్,విట్టల్ రెడ్డి ఫసీయుద్దీన్,జంగీ శ్రీకాంత్ దస్నెట్టి పాండు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కృష్ణ,మనీల్ సార్ రాయికోడ్ నడిమి దొడ్డి రాజు రాయిపల్లి సలావొద్దీన్,లింగపల్లి దత్తు,నాగ్వర్ సయ్యద్ హనుమన్న పటేల్,మొయిజోద్దీన్,నాగ్వర్ పీ.అనిల్ పలువురిని పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా అంజయ్యను సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు టిపిటిఎఫ్ నాయకులు వై.అశోక్ కుమార్ టిపిటిఎఫ్ పూర్వ అధ్యక్షులు సి.హెచ్ రాములు ఫెడరేషన్ పూర్వ అధ్యక్షులు పి.భాస్కర్,పి.నాగేశ్వర్ రావు,జీవన్ రావు,రాష్ట్ర కౌన్సిలర్స్ ఎస్.జనార్ధన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు రాయికోడ్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు గోపాల్ నాగరాజు జిల్లా నాయకులు బి.నర్సింలు ఎల్.పుండరికం జి.శ్రీనివాస్ రావు జి.రవీందర్ జి.చంద్రశేఖర్ వీరయ్య నగేష్ జిన్రాజ్,పీఆర్టీయూ నాయకులు జిల్లాలోని ఆయా మండలాల విద్యాధికారులు మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్,మాజీ డిసిఎంఎస్ చైర్మన్ సిద్దన్న పాటిల్,మండల నాయకులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బంధుమిత్రులు,శ్రేయోభిలాషులు,జర్నలిస్టులు,పత్రిక రిపోర్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశవాణి తొలి స్వరకర్త

సుప్రసిద్ధ వాగ్గేయకారునిగా, స్వరకర్తగా, గీత రచయితగా, విజయవాడలోని ఆకాశవాణి సంచాలకులుగా రేడియో శ్రోతలకు చిరపరిచితులు. అయన తొలితరం సంగీత దర్శకుల్లో ఒకరు. ఆయన రచించిన వాగ్గేయకార చరిత్ర 20వ శతాబ్దంలో తెలుగులో వచ్చిన గొప్ప పుస్తకాల్లో ఒకటి. 1947 లో దేశం స్వాతంత్ర్యం పొందిన అర్థరాత్రి భారత ప్రధాని సుప్రసిద్ధ ప్రసంగం పూర్తవగానే రజనీ రచించి, స్వరపరచిన 'మాదీ స్వతంత్రదేశం, మాదీ స్వతంత్ర జాతి' టంగుటూరి సూర్యకుమారి గానం ఆసేతుహిమాచలం ప్రతిధ్వనించింది. తొలి స్వాంత్ర్య దినోత్సవం రోజున స్వయంగా రచించి స్వరపర్చిన 'జయభేరి, వాయించు నగారా గీతం' మద్రాసు ఆకాశవాణి కేంద్రం నుంచి ప్రసారమయ్యాయి. ఆ తర్వాత అర్థశతాబ్దం పైగా ఆయన తెలుగునాట లలిత సంగీతమనే ఒక నూతన గాన సంప్రదాయాన్ని సృష్టించి, పెంపొందించి, తానొక వాగ్గేయ కారుడిగా అవతరించడమే కాక, మరెందరో వాగ్గేయకారులకు మార్గదర్శకులుగా ఉన్నారు. 1920 జనవరి 29న పశ్చిమ గోదావరి జిల్లా నిడదోలులో రజనీకాంత రావు జన్మించారు. ఆయన తండ్రి బాలాంత్రపు వేంకటరావు ప్రసిద్ధి చెందిన వేంకట పార్వతీశ కవుల్లో ఒకరు కావడం విశేషం. 1940-41 ప్రాంతంలో ఇరవయ్యేళ్ల నాడు ఆల్ ఇండియా రేడియో సంస్థలో ఉద్యోగంలో చేరగా, నాటి నుండి రిటైరయ్యే వరకూ దేశంలోని వివిధ ప్రాంతాల్లోని కేంద్రాల్లో పనిచేసి 1978లో రేడియో స్టేషన్ డైరెక్టరుగా రిటైరయ్యారు. ఆకాశవాణిలో తొలి స్వరకర్తగా శ్రోతలను అలరించారు. విజయవాడ ఆకాశవాణి కేంద్రానికి జాతీయస్థాయి గుర్తింపు తెచ్చిన వారిలో రజనీకాంతరావు కీలకమైన వారు. అలాగే తొలితరం సంగీత దర్శకుల్లోనూ బాలాంత్రపు కూడా ఒకరు. రజనీ" అని పిలుచుకునే బాలాంత్రపు రజనీ కాంతరావు ఒక వ్యక్తి కాదు, ఆయన ఏదో ఒక కళకే పరిమితం కాదు. ఆయన ఒక రచయిత, వాగ్గేయ కారుడు, రేడియో కళాకారుడు, సినీ పాటల - మాటల రచయిత, సంగీత దర్శకుడు. సంగీతంలో , సాహిత్యంలో, ముఖ్యంగా కవిత్వంలో రజనీది ఒక ప్రత్యేక శైలి. సాధారణత్వం - సంక్లిష్టత, ప్రాచీనత - ఆధునికత, అచ్చ తెలుగు మాటలు - సంస్కృత భూయిష్ట సమాసాలు, అనేక పరస్పర విరుద్ధ విషయాలు అయన కవిత్వంలో పదబంధాల్లో చోటు చేసుకున్నాయి. ప్రయోగాలు - సంగీత రూపకాలు, యక్షగానాలు, నాటికలు, సంగీత శిక్షణ, ఉషశ్రీ గారి ధర్మ సందేహాలు, ఈ మాసపు పాట, బావగారి కబుర్లు, ఇంకా ఎన్నో కార్యక్రమాల రూపకర్త ఆయన. వీటికి సంబంధించిన రచనలు చేయడం, బాణీలు సమకూర్చడం ఒక ఎత్తు, వాటిని గాయనీ గాయకులతో, వాద్య బృందంతో నిర్వహించడం మరొక ఎత్తు, రేడియో కోసం రచయిత గుడిపాటి వెంకటాచలంను అయన చేసిన ఇంటర్వ్యూ ఈ నాటికి కూడా అపురూపమైనదిగా పరిగణిస్తారు. ఆలిండియా రేడియో లలిత సంగీత విభాగాన్ని తన ప్రతిభతో సుసంపన్నం చేశారు. రజనీ రచించి, స్వరపరిచిన అనేక కృతులు తెలుగు వారి సాంస్కృతిక, సంగీత రంగాల్లో నిలిచి పోయాయి. ప్రఖ్యాత కర్ణాటక సంగీత విద్వాంసుడు మంగళంపల్లి బాలమురళీకృష్ణ తన సంగీతంలో లిరిసిజం రజనీ ప్రభావమేనన్నారు. లలిత సంగీతానికి, తెలుగు సాహిత్యానికి మధ్య సంబంధాన్ని నెలకొల్పి, దానికి రూపకల్పన చేసిన గొప్ప సంగీత కారులుగా ఘంటసాల వెంకటేశ్వరరావు, సాలూరి రాజేశ్వరరావులతో పాటు రజనీకాంతరావు తెలుగు సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తారు. ఠాగూర్ అకాడమీ రత్న - రవీంద్రనాథ్ ఠాగూర్ 150 జయంతి సందర్భంగా సంగీత నాటక అకాడమీ ప్రదానం, కళాప్రపూర్ణ - ఆంధ్ర విశ్వ విద్యాలయం 1981 లో బహూకరించిన గౌరవ డాక్టరేట్, కళారత్న అవార్డు - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2007 లో ఇచ్చిన పురస్కారం, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం - 1961. ఆంధ్ర వాగ్గేయకారుల చరిత్ర ఉత్తమ పరిశోధనా గ్రంథానికి, ప్రతిభా మూర్తి జీవితకాల సాఫల్య బహుమతి - అమెరికాలోని అప్పజోస్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్ వారి పురస్కారం, నాథ సుధార్ణవ - మదరాసు మురళీరవళి ఆర్ట్ అకాడమీ, పుంభావ సరస్వతి, నవీన వాగ్గేయకార, 2008లో తెలుగు విశ్వ విద్యాలయం నుండి సాంస్కృతిక రంగంలో విశిష్ట పురస్కారాలు ఆయనకు లభించాయి. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, రజనీకాంతరావు 2018, ఏప్రిల్ 22 ఆదివారం రోజున మరణించాడు

## రవివర్మ చిత్రాలకు ప్రేరణ అంజనీబాయి మాల్పేకర్గా

"రవివర్మకే అందని ఒకేఒక అందానివో" "రవి చూడని పాడని నవ్య నాదానివో" అంటూ "రావణుడే రాముడైతే" చిత్రం (1980)కోసం, వేటూరి సుందర రామమూర్తి కలం నుండి జాలువారి, బాలు - జానకి గళాల నుండి అలవోకగా, సుమధురంగా గానం చేయబడిన పాట, సంగీత ప్రియులకు సుపరిచితమే.చిత్రకళకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చిన చిత్రకారుడు రాజా రవివర్మ. హైందవ సంస్కృతిలో అంతర్భాగమైన రామాయణ, మహాభారత ఆది పురాణాలలో ఘట్టాలను, చిత్రాలుగా మలిచి, గుర్తింపు పొందారు రాజా రవివర్మ. ఆయన తన చిత్రాలను, దక్షిణ భారత స్త్రీల లాగా ఊహించి, అందంగా చిత్రించే వాడు. ముఖ్యంగా మహాభారతంలోని నల దమయంతుల, శకుంతల దుష్యంతుల కథలలోని ఘట్టాలను, చిత్రాలుగా చిత్రించి ఎంతో పేరు సంపాదించారు. భారతీయుల ఊహలలో, తమ పురాణాలలో ఉన్న పాత్రలు రవివర్మ రూప కల్పన చేసిన చిత్రాల్లాగా మారిపోయాయి అంటే అతిశయోక్తి లేదు. రవివర్మ చిత్రాలకు ప్రపంచ వ్యాప్తంగా అభిమానులున్నారు. మరి ఆయన చిత్రాల్లో కనిపించే ముగ్ధమనోహర సౌందర్యవతి నిజంగానే ఈ భూమి మీద ఉందా లేదా ఊహా సుందరియా అన్న అనుమానం చాలామందికి వస్తుంది. అయితే అంజనీ బాయి మాల్పెకర్ రవివర్మ చిత్రాలకు నమూన అని అంటారు. సంగీత కళాకారిణిగానే ఎక్కువ మందికి తెలిసిన ఆమె... రవివర్మ కుంచెతో ప్రాణం పోసుకున్న లేడీ ఇన్ ది మూన్లైట్", "లేడీ ప్లేయింగ్ స్వర్బాట్", "మోహిని" ,"ది హార్ట్‌బ్రోకెన్" తదితర చిత్రాలకు ప్రేరణ అని అతి తక్కువ మందికి తెలుసు. పండిత్ అంజనీబాయి మాల్పెకర్ (22 ఏప్రిల్ 1883 - 7 ఆగస్టు 1974) ప్రముఖ భారతీయ సంప్రదాయ సంగీత గాత్ర కళాకారిణి. హిందూస్థానీ సంగీతంలో భెండి బజార్ గరానా శైలిలో ఆమె ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. ఆమె ప్రముఖ సంగీత విద్యాంసుడు ఉస్తాద్ నజీర్ ఖాన్ శిష్యురాలు. గోవాలోని మాల్పేలో 22 ఏప్రిల్ 1883లో కొంకణి భాష మాట్లాడే గోవా సంగీత కారుల కుటుంబంలో అంజనీ జన్మించారు. ఆమె తాత గుజాబాయి, తల్లి నబుబాయిలు సంగీత ప్రపంచంలో చాలా ప్రసిద్ధి చెందిన వారు. తన 8వ ఏట ఉస్తాద్ నజీర్ ఖాన్ వద్ద భెండి బజార్ గరానా శైలిలో సంగీత శిక్షణ తీసుకున్నారు. గురువుతో పాటు ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ అందుకున్న మొదటి మహిళగా ఆమె పేరు నమోదు చేసుకున్నారు. ఎనిమిదేండ్ల పాటు కఠోన సంగీత సాధన చేసిన ఆమె 1899లో తన 16వ ఏట ముంబైలో మొదటిసారి కచేరి చేశారు. ఆ సమయంలో మహిళలు ప్రదర్శనలు ఇచ్చేవారు కాదు. కానీ అంజనీ మాత్రం తన కచేరీల ద్వారా ఎంతో గౌరవం పొందారు. 1920 వరకు ఆమె సంగీత కెరీర్ చాలా బాగా సాగింది. అయితే ఆమె గురువు చనిపోవడంతో ప్రజా ప్రదర్శనలకు దూరమైనారు. అందమైన ఆమె రూపం కూడా ప్రదర్శనలకు దూరం కావడానికి ఒక కారణం. కచేరిలో కొందరు ప్రేక్షకుల నుంచి వచ్చే వేధింపులు ఆమెను బాధించేవి. దాంతో ఆమె కచేరిలు ఆపేసి 1923 నుంచి పూర్తిగా సంగీత శిక్షణకే సమయం కేటాయించేవారు. ఆమె వద్ద సంగీతం నేర్చుకున్న కుమార్ గాంధర్వ, కిషోర్ అమోంకర్ ప్రసిద్ధ సంగీత కళాకారుడిగా పేరు తెచ్చుకున్నారు. అద్భుతమైన గాత్రంతో పాటు అపూర్వమైన అందం ఆమె సొంతం. ప్రముఖ చిత్రకారుడు ఎం.వి. ధురంధర్ ఆమె చిత్రాన్ని గీసినప్పుడు రవివర్మ చూసి అబ్బురపడ్డారట. తమ చిత్రాల ర్పూప కల్పనకు ఆమెను ప్రేరణగా తీసుకున్నారు. "లేడీ ఇన్ ది మూన్లైట్", "లేడీ ప్లేయింగ్ స్వర్బాట్", "మోహిని", "ది హార్ట్‌బ్రోకెన్" తదితర చిత్రాలకు అంజనీ ప్రేరణగా నిలిచారు.

## కార్మెల్ పాఠశాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ సెర్మని వేడుక




**మందమర్రి,ఏప్రిల్22(సూర్య రేఖ)** మందమర్రి పట్టణంలోని కార్మెల్ ఉన్నత పాఠశాల ఆవరణలో గ్రాడ్యుయేషన్ సెర్మని (స్నాతకోత్సవ) వేడుక కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 88 మంది విద్యార్థులు పాల్గొని స్పీచ్,సాంస్కృతిక నృత్య ప్రదర్శనతో అలరించారు.ఈ సందర్భంగా కార్మెల్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు జేవీఆర్ రెక్స్ ఎస్ జే మాట్లాడుతూ..క్రమశిక్షణకు,చదువుకు మారు పేరు కార్మెల్ పాఠశాల అని,విద్యార్థుల తల్లిదండ్రుల సహకారం ఉపాధ్యాయుల కృషితో విలువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందిస్తున్నామని తెలిపారు.కార్మెల్ పాఠశాల గత 62 సంవత్సరాలుగా విద్య రంగంలో రాణిస్తూ,ఇందులో విద్యను అభ్యసించిన ఎంతో మంది ఉన్నత ఉద్యోగాలు సాధించి స్థిరపడ్డారని తెలిపారు.విద్యార్థులు చక్కని నడవడిక క్రమశిక్షణతో మంచి విద్యార్థులుగా ఎదిగి సమాజానికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



**మందమర్రి,ఏప్రిల్22(సూర్య రేఖ)**మంచిర్యాల జిల్లాలోని మందమర్రి పట్టణంలో ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ 6వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు.ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ ఉద్భవించి నేటితో 6 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ అజీమోద్దీన్,ఉపాధ్యాయులు సుద్దాల ప్రభుదేవాలు మాట్లాడుతూ..ఈ రోజుల్లో యువత చెడు మార్గంలో వెళుతున్న తరుణంలో ఆ మార్గాన్ని ఎంచుకోకుండా ప్రజలకు సేవ చేయాలని ఒక కొత్త మార్గం ఎంచుకోవాలని వారు కోరారు.గత 5 సంవత్సరాలుగా మాకు సహకరించి మా కోసం ముందుండి నడిపిన ప్రతి ఒక్కరికి ప్రజాసేవ వెల్ఫేర్ సొసైటీ తరపున పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఇలాగే మీరు ప్రోత్సాహం అందిస్తే మరిన్ని మంచి కార్యక్రమాలు రాబోయే రోజుల్లో తీసుకు వస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నంది పాట రాజ్ కుమార్,జిల్లా కార్యదర్శి గాండ్ల సంజీవ్, మండల అధ్యక్షుడు సకినాల శంకర్,బెల్లంపల్లి పట్టణ అధ్యక్షుడు ఓరం కవిరాజ్,దాడి రాజు అబిద్ కిరణ్ చరణ్ చింటూ అజయ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు జేఎన్టీయూహెచ్‌లో నాలుగవ రోజుకు చేరిన సమ్మె

### ఉద్యోగాల క్రమబద్ధీకరణ కోరుతూ ఆందోళన

**జగిత్యాల :** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్టీయూహెచ్) కొండగట్టు క్యాంపస్‌లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు తమ సేవలను క్రమబద్ధీకరించాలనే ప్రధాన డిమాండ్‌తో చేపట్టిన నిరవధిక సమ్మె నాలుగవ రోజుకు చేరుకుంది. దీక్షాశిపురంలో కూడి, నినాదాలు చేస్తూ ప్రభుత్వం తమ గోసని పట్టించుకోవాలంటూ వారు డిమాండ్ చేశారు. ఇటీవల ఓయూలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులను అక్రమంగా అరెస్ట్ చేసిన ఘటనను వారు తీవ్రంగా ఖండించారు.ఇది ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసే చర్య. మేము న్యాయం కోరుతూ శాంతియుతంగా పోరాటం చేస్తే ప్రభుత్వం ఈ రీతిలో అణిచివేయడమా. అంటూ వారు ప్రశ్నించారు. ఓయూ వీసీ నియంతలా వ్యవహరిస్తున్నారని, ప్రశాంతంగా నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులను అరెస్టు చేయడం చాలా దురదృష్టకరమని వారు అభిప్రాయపడ్డారు. ఇలాగే ప్రభుత్వం గానీ, ఉన్నత అధికారులు గానీ మా నిరసనను అణచివేయాలనే ప్రయత్నిస్తే, మేము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మా పట్ల సానుకూలంగా ఉందన్న మేము నమ్ముతున్నా, కొన్ని విశ్వవిద్యాలయాల ఉన్నతాధికారులు ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టించే నివేదికలు ఇస్తూ మా ఉద్యోగాల క్రమబద్ధీకరణకు ఆటంకం కలిగిస్తున్నారని " వారు ఆరోపించారు. 'మేము ఎలాంటి అదనపు కోరికలు కోరడం లేదని. మా సేవలను గుర్తించి, న్యాయంగా క్రమబద్ధీకరించాలని మాత్రమే ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని వారు స్పష్టంచేశారు. ఈ నిరసన కార్యక్రమంలో డాక్టర్ వినోద్ కుమార్, రాకేష్, వెంకటేష్, రాజేష్, దిలీప్, రాజేందర్, సమ్రన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు సమన్వయంతో పుష్కర పనులు చేయాలి

**జయశంకర్ భూపాలపల్లి :** సరస్వతి పుష్కరాలు మన జిల్లాలో జరిగే అత్యంత ప్రతిష్ఠాత్మక పుష్కరాలు కావడంతో, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి షెడ్యూల్ ప్రకారం పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, దేవాదాయ శాఖ, ఆర్టీసీ వంటి వివిధ శాఖల అధికారులతో పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంజినీరింగ్ శాఖల అధికారులు ఇప్పటికే పనుల షెడ్యూల్ ఇచ్చినట్లు తెలిపారు. ఆ షెడ్యూల్ ప్రకారం పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా నిర్దేశిత అన్ని పనులు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో పుష్కర ఏర్పాట్లు విజయవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు

# పేద కుటుంబాలకు అండగా ప్రజా ప్రభుత్వం





**సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం..**
**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**భూపాలపల్లి,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** రాష్ట్రంలో నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని,సన్నబియ్యం పంపిణీ నిరుపేదలకు వరంగా మారిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో దళిత కుటుంబానికి చెందిన దారకొండ నాగరాజు నివాసంలో గ్రామానికి చెందిన నాయకులతో కలిసి నేలపై కూర్చుని భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదలందరికీ పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించ బడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# నార్లపూర్ లో ఉచిత మెగా వైద్య శిబిరం







**నిజాంపేట,ఏప్రిల్22(సూర్యరేఖ)** మండల పరిధి లోని నార్ల పూర్ గ్రామంలో మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అసైన్డ్ రాష్ట్ర భూసమితి ప్రెసిడెంట్ బైండ్ల నందు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామ కార్యదర్శి స్రవంతి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 250 నుండి 300 పైగా గ్రామ ప్రజలకు బిపి, షుగర్,థైరాయిడ్ ఈసీజీ,టెస్టులు నిర్వహించారు. అవసరమైన వారికి చెవి ముక్కు గొంతు థైరాయిడ్ గర్భసంచి శరీర సంబంధిత వ్యాధులకు గాను ఉచితంగా ఆపరేషన్ చేయించడానికి మల్లారెడ్డి హాస్పిటల్ కు రిఫర్ చేయడం జరిగింది.దీర్ఘకాలిక సమస్యలు ఉన్న వారిని మల్లారెడ్డి హాస్పిటల్ లో ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు.ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్న గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి బోయినిచంద్రయ్య సుధాకర్,మాజీ ఎంపిటిసి సుదర్శనం,కాసమైన శ్రీశైలం,మల్లారెడ్డి హాస్పిటల్ స్టాఫ్ నర్స్,లు సోని గ్రాయత్రి ఫార్మా కరిష్మా మార్కెటింగ్ మేనేజర్ ఎండి. మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించాలి








**నార్లపూర్ లో ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం...**

**నిజాంపేట,ఏప్రిల్22(సూర్యరేఖ)**మండల పరిధిలోని నార్లపూర్ గ్రామంలో మంగళవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాజా మాజీ సర్పంచ్ అమర సేనా రెడ్డి,ఐకెపి,సిసి లక్ష్మీ,చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రామంలో రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసేలా ఐకెపి ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు.రైతులు దళారుల నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు.రైతుకు వడ్ల ధర మద్దతు ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, బ్రిగేడుకు సంబంధించి 2300 కేటాయించడం జరిగిందని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ లక్ష్మారెడ్డి,గ్రామ కార్యదర్శి స్రవంతి అధ్యక్షురాలు రేవతి,వివోఏలు రజిత,శ్యామల,ఫీల్డ్ అసిస్టెంట్ రవి,బోయిని చెంద్రం,నాగరాజు శ్రీశైలం,లైన్ మెన్ వీరేశం,జగన్,నీలంబాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక శాఖ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయాలి..

**ఎంసిపిఆర్ యు పార్టీ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ డిమాండ్**



**బెల్లంపల్లి,ఏప్రిల్ 22 (సూర్యరేఖ)** బెల్లంపల్లి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు చేయాలని జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్ కి కార్మిక శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ... బెల్లంపల్లిలో దాదాపు పదివేల పైచిలుకు కార్మికులు ఉన్నారని,కార్మికుల కోసం అడ్డా మీద వాటర్ సౌకర్యాలు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు.దాదాపు కొన్ని సంవత్సరాల నుండి అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా కూడా కూలీల దాహాన్ని మాత్రం తీర్చడం లేదని రెక్కడితే డొక్కాడని నిరుపేదలు ప్రభుత్వాన్ని మణులు మాణిక్యాలు అడగడం లేదనీ దాహం కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తులు చేస్తున్నారని మొరపెట్టుకున్నారు.అడ్డ కూలీల బాధలు మాత్రం ఇక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులుఅధికారులు పట్టించుకోకపోవడం చాలా వింతగా విచిత్రంగా ఉందని,ఇప్పటికైనా అడ్డా కూలీల కోసం చలివే లింద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు.జిల్లా అధికారులు స్పందించాలని వెంటనే బెల్లంపల్లిలో ఉన్న అడ్డా కూలీల ప్రాంతంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది,లేనియెడల ఎంసిపిఐయు పార్టీ ఆధ్వర్యంలో తగు ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సబ్బని రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## స్కూటీ బైక్ ఢీ వ్యక్తికి తీవ్ర గాయాలు..




**నిజాంపేట,ఏప్రిల్22(సూర్యరేఖ)**మండల కేంద్రంలో బైక్ స్కూటీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మంగళవారం ఉదయం చోటుచేసుకుంది.ఈ మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖాజీపూర్,కు చెందిన గంజి జీవన్ రెడ్డి,స్కూటీపై నస్కల్ రోడ్డు క్రాస్ చేస్తున్న క్రమంలో బచ్చురాజు పల్లి,కి చెందిన సుంచురాకేష్,బైక్ ను ఢీకొనడంతో జీవన్ రెడ్డి,కి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని తలకు గాయాలై కింద పడిన వ్యక్తికి అధిక రక్తస్రావం జరగడంతో 108 అంబులెన్స్ లో దుబ్బాక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్న హెడ్ కానిస్టేబుల్ మురళి కానిస్టేబుల్ నవీన్,విజయ్,లను గ్రామస్తులు అభినందించారు.

## రాంపూర్ హైస్కూల్ లో "ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ కార్యక్రమం..




**నిజాంపేట,ఏప్రిల్22(సూర్యరేఖ)**మండల పరిధిలోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం"ఏక్ భారత్ ఏక్ శ్రేష్ఠ" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హర్యానా రాష్ట్రానికి సంబంధించిన సంస్కృతి-సాంప్రదాయాలు,ఆచార వ్యవహారాలు భాషా వేషధారణ ఆహారపు అలవాట్ల గురించి సంభాషించారు. విద్యార్థుల వేష ధారణ ఆకట్టుకుంది.వివిధ రాష్ట్రాల చిహ్నాలను చార్టుల రూపంలో విద్యార్థులు ప్రదర్శన ఇచ్చారు.హర్యానా భాషలో విద్యార్థులు సంభాషించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి మాట్లాడుతూ...భిన్నత్వంలో ఏకత్వంలో భాగంగా సర్దార్ పటేల్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రతి పాఠశాలలో ఏడాది పాటుగా నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులను ప్రోత్సహించిన లాంగ్వేజ్ టీచర్లను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య,అర్జున్ సుకన్య,నరేష్ చంద్రకాంత్ కుమారస్వామి షాదుల్లా పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను కలిసిన ఎమ్మార్పీఎస్ టిఎస్ నాయకులు



**నిజాంపేట,ఏప్రిల్22(సూర్యరేఖ)** మెదక్ నిజామాబాద్,కామారెడ్డి,జిల్లాలో దళితులపై దాడులు అలాగే ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసుల విషయంపై మంగళవారం తెలంగాణ ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య నివాసంలో జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మెదక్ నుండి సిద్దిపేట వరకు రోడ్డు వెడల్పులో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను తొలగించడం జరిగిందన్నారు. తెలంగాణలో ఎస్సీ ఎస్టీ విద్యార్థులు చాలా మంది గురుకుల పాఠశాలలో తేదీ తెలియక దరఖాస్తు చేసుకోలేదని 2025-26 సంవత్సరానికి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లా కలెక్టర్ లకు జిల్లా విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ,లకు లేఖ రాసి మరోసారి పరీక్ష నిర్వహించాలని కోరారు. ఎస్సీ,ఎస్టీ మైనారిటీ వర్గాల సమస్యలు విన్నవించడంతో సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సల్లూరి శ్రీనివాస్,ఆందోల్ దళిత నాయకుడు నాగరాజ్, అధ్యక్షులు జనగామ స్వామి,మెదక్ కాంగ్రెస్ యువ నాయకులు పవన్,తదితరులు పాల్గొన్నారు.

# సిఎస్ఐఆర్ స్టార్ట్ అప్ కాంక్లేవ్ ప్రారంభించిన కేంద్రమంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్





## పాల్గొన్న ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,ఏప్రిల్ 22(సూర్యరేఖ)**కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ హైదరాబాద్ హబ్సిగూడలో సిఎస్ఐఆర్ స్టార్ట్ అప్ కాంక్లేవ్ ను ప్రారంభించారు.నగరంలోని సిఎస్ఐఆర్ లాబొరేటరీలు,ఐఐసిటి,సీసీఎంబీ,ఎన్ జి ఆర్ఐ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సులో 70 పైగా స్టార్టప్ లు తమ ఉత్పత్తులు ఐడియాలను ప్రదర్శించాయి.ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి





ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**ఉప్పల్,ఏప్రిల్ 22 (సూర్యరేఖ)** ఏప్రిల్ 27 న వరంగల్ లో జరిగే పార్టీ ఆవిర్భావ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.మంగళవారం డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వం వైఫల్యాలు ప్రజా వ్యతిరేకత వరంగల్ సభ వేదికగా ఎండగట్టాలని ఆయన అన్నారు.27 న పార్టీ ఆవిర్భావ రజతోత్సవ వేడుకల సందర్భంగా ఉప్పల్ వ్యాప్తంగా గులాబీ జెండా ఎగరేయాలని ఆయన కోరారు.రేవంత్ రెడ్డి పాలన పెయిల్ అయిందని,హైడ్రా పేరుతొ పేద ప్రజల జీవితాలు నాశనం చేసిందని,భూముల అమ్మకాల పేరుతో మూగ జీవాల గోస పోసుకున్నాడని ఆరోపించారు.మూగ జీవాలు రేవంత్ రెడ్డిని క్షమించవు అని ఆయన అన్నారు.రుణమాఫీ చేస్తామని సగం రుణమాఫీ చేసి చేతులు ఎత్తేసిండని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వానకాలం రైతుబందు ఎగొట్టిన డబ్బులు 13 వేల కోట్లు.. రుణమాఫీ చేసింది 14 వేల కోట్లు అంటే రైతు బందు ఎగొట్టి రుణ మాఫీ సగం చేసిండు అని ఆయన అన్నారు.ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు,భారీ ఎత్తున రావాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు,మాజీ డివిజన్ అధ్యక్షులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సొంతగూటికి భారాసా నేతలు



**కామారెడ్డి,ఏప్రిల్22(సూర్యరేఖ)** అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ అన్నారు.మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో భారాస మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు పెద్ద ఎత్తున భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు.వారికి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ..కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తానన్న మాట ఎక్కడికి పోయిందని ఆయన అన్నారు.అబద్ధాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలో ఇంటికి వెళుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో భారత రాష్ట్ర సమితి పార్టీ అధికారంలోకి వస్తుందని గంప గోవర్ధన్ అన్నారు.ఈ నెల 27న వరంగల్ లో జరిగే పార్టీ బహిరంగ సభకు యువకులు,నిరుద్యోగులు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని గంప గోవర్ధన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ చేరికల కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి పట్టణ యూత్ ఉపాధ్యక్షుడు చంద్రకాంత్ పాల్గొన్నారు.భారత రాష్ట్ర సమితి పార్టీ సీనియర్ నాయకులు మామిండ్ల నాగయ్య,కుంభాల రవి యాదవ్,జూకంటి ప్రభాకర్ రెడ్డితో పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు నిజాంపేటలో కరెంటు అంతరాయం..



**నిజాంపేట,ఏప్రిల్22(సూర్యరేఖ)**మండల కేంద్రంలో నేడు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ గణేష్,ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిజాంపేట మండల కేంద్రంలో 765 డిజి రోడ్డు పనులలో భాగంగా 11 కెవి మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రతి లబ్ధిదారునికి చేరాలి

కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్,ఏప్రిల్ 22 (సూర్యరేఖ)** ఉప్పల్ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మల్లాపూర్ 5వ డివిజన్ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్ లో జరుగుతున్న జై బాపు జై భీమ్,జై సంవిధాన్ తో ప్రతి కాలనీకి కాంగ్రెస్ శ్రేణులు వెళ్లారు. ప్రస్తుతం డోర్ టూ డోర్ ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యం,ఫ్రీ బస్సు గృహజోతి,రూ.500 లకే గ్యాస్,ప్రతి ఇంటికి వెళ్లి పథకాలు అందని వారిని గుర్తించి వారికి అందేలా కార్యక్రమం చేపట్టారు. అందులో భాగంగా మంగళవారం మల్లాపూర్ కాలనీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.అనంతరం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కో-ఆర్డినేటర్, మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధనపాల్ రెడ్డి,డివిజన్ సీనియర్ నాయకులు మహిళా నాయకురాళ్లు,ఎస్ సి,ఎస్ టి,బిసి,మైనార్టీ,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్ యుఐ నాయకులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**బెల్లంపల్లి,ఏప్రిల్ 22 (సూర్యరేఖ)**బెల్లంపల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు బెల్లంపల్లి శాసనసభ్యులు గడ్డం వినోద్ వెంకటస్వామిని అంబేద్కర్ కాలేజీలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.బెల్లంపల్లి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు సంబందించిన సమస్యల మీద విశ్రుతంగా ఏమ్మెల్యే తో చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించారు.ఇప్పటి నుండి బెల్లంపల్లి పట్టణంలో పార్టీ వ్యవహారాలు,ప్రభుత్వ కార్యక్రమలైనా అయినా పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య సీనియర్ నాయకులు మత్తమరి సూరిబాబు,మాజీ చైర్మన్ చూసుకుంటారని ఎమ్మెల్యే సూచించడం జరిగింది.అంతే కాకుండా ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంభందించిన విషయాలు ఆయా వార్డులలో ఉన్నటువంటి ఇందిరమ్మ కమిటీ సభ్యులు చూసుకోవాలని,వార్డు కమిటీల మీద వేసిన 11 మంది కమిటీ రద్దు చేశామని శాసనసభ్యులు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ముచ్చర్ల మల్లయ్య టిపిసిసి,రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి,జిల్లా జనరల్ సెక్రటరీ గెల్లి జయరాం,సిలివేరు సత్యనారాయణ,బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నయీం సీనియర్ నాయకులు ఢీకొండ రాజలింగు,గెల్లి రాజలింగు యూత్ కాంగ్రెస్ నాయకులు సన్నీ బాబు,అన్ని విభాగాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# ఘనంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామీ 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు






**ఉప్పల్,ఏప్రిల్ 22 (సూర్యరేఖ)** కాప్రా శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ నూతన ధర్మకర్తల పర్యవేక్షణలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం ఉదయం స్వామీ వారికీ సుప్రభాత సేవ వేద పారాయణం,శ్రీ లక్ష్మీ సుదర్శన హావనం అనంతరం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వార్ల కళ్యానోత్సవం కాప్రా పుర నాయకులు,ప్రజలు, భక్తుల సమక్షంలో కన్నుల పండుగగా జరిగింది. ఆలయ నూతన ధర్మకర్తలు,ఈ.వో. కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చారణలతో ఘనంగా నిర్వహించడం జరిగినది.అనంతరం అన్న ప్రసాదవితరణ జరిగినది. ఈ వేడుకలో కాప్రా మండల తహసీల్దార్ పి. సుచరిత,కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి ధన్ పాల్ రెడ్డి,కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విఠల్ నాయక్,ఏఎస్ రావ్ నగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి,శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయం నూతన ధర్మకర్తల మండలి సభ్యులు పడమటి మల్లారెడ్డి పి.బాబురావు,జి. సత్యనారాయణ నరేందర్ గౌడ్ శ్రీధర్ రెడ్డి,పి.వినోద్ కుమార్,ఆలయ క్లర్క్ శ్రీనివాస్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పవన్ కుమార్ టి.శ్రీహరి నాగరాజు శివకుమార్ ప్రదీప్ అలీ ముస్తఫాఎన్ఎస్ యుఐ నాయకులు ఆకుల సంతోష్ మనోజ్ అజీజ్ కాప్రా డివిజన్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి అరుణ్ కిరణ్ డి.అజయ్ విజయ్ అభి,గౌతమ్, వినయ్,స్థానిక పెద్దలు నాయకులు అంజయ్యగౌడ్,కే. కుమార్ ఎన్ మహేష్ జి.సత్యనారాయణ జి. సత్తయ్య దశరథ్ ఎన్ కుమార్ మహిళలు భక్తులు పాల్గొన్నారు.

## నాచారం ప్రధాన రహదారి రోడ్డు వెడల్పుకు సహకరించాలని కేంద్రమంత్రికి ఉప్పల్ ఎమ్మెల్యే విజ్ఞప్తి



**ఉప్పల్,ఏప్రిల్ 22 (సూర్యరేఖ)** నాచారం ప్రధాన రహదారిలో ఐఐసిటి ఇన్స్టిట్యూట్,ఐఐసిటి క్వార్టర్స్ రోడ్డును వెడల్పు చేయాలని ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ కి వినతి పత్రం అందజేశారు.సమస్యపై ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కేంద్రమంత్రికి చాలా వివరంగా తెలియజేయడం జరిగింది.ప్రధానంగా నాచారంలో అనేక పెద్ద స్కూళ్లు ఉండడమే కాకుండా చర్లపల్లి కొత్త రైల్వే స్టేషన్ కు వెళ్లే దారి కూడా ఇదే కావడం వల్ల నిత్యం ఈ ప్రధాన రహదారిపై వేల వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి.ఎన్ఎఫ్ సి, ఈసిఐఎల్ కంపెనీలకు వెళ్లేవారు కూడా ఇదే దారి గుండా వెళుతుంటారని ఎమ్మెల్యే కేంద్రమంత్రికి వివరించారు.ఐఓసిఎల్,బిపిసిఎల్ కంపెనీల అనేక పెట్రోల్ డీజిల్ ట్యాంకర్లు ఇదే దారి గుండా వెళ్తుంటారని తెలియజేయడం జరిగింది. నాచారం నుండి హబ్సిగూడ వెళ్లే వారికి ఐఐసిటి కాంపౌండ్ వాల్ ప్రారంభమయ్యే వరకు సునాయాసంగా వచ్చిన ఐఐసిటి కాంపౌండ్ వాల్ నుండి హబ్సిగూడ వరకు వెళ్లడానికి కనీసం 15 నిమిషాలు పడుతుందని తెలియజేయడమైనది. సమస్యను విన్న కేంద్రమంత్రి తప్పకుండా రోడ్డు వెడల్పుకు సహకరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్,ఐఐసిటి శ్రీనివాస్ రెడ్డి, సీసీఎంబీ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు







**రామాయంపేట,ఏప్రిల్ 22(సూర్యరేఖ)** ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో రామాయంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. బైపిసి విభాగంలో 1000కి గాను 8094, బిపిసి విభాగంలో 1000కి గాను 887,బైపిసి విభాగంలో 825 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు అభినందించారు.ఈ మేరకు కళాశాల అధ్యాపకులతో పాటు పట్టణ ప్రజలు విద్యార్థులను అభినందించారు.

## కాసిపేట్ మండల పరిధిలో కార్డెన్ అండ్ సెర్చ్







**బెల్లంపల్లి,ఏప్రిల్22(సూర్యరేఖ)**రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా,మంచిర్యాల డిసిపి ఏ.భాస్కర్ ఉత్తర్వుల మేరకు బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆదేశానుసరం మంగళవారం కాసిపేట్ మండలంలోని కోమటి చేను గ్రామంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి కాసిపేట్ మందమర్రి,రామకృష్ణాపూర్,దేవపూర్ ఎస్సైలు సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ (కార్డన్ అండ్ సెర్చ్) నిర్వహించారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు ఈ ప్రాంతంలో ఉంటున్నారా లేదా,అపరిచిత వ్యక్తులకు ఇక్కడ ఎవరైనా షెల్టర్ ఇస్తున్నారా అనే కోణంలో విచారించారు.ప్రతి ఒక్కరి ఆధార్ కార్డ్ గుర్తింపు కార్డ్ పరిశీలించారు.అదే విధంగా ఈ ప్రాంతంలో నివసించే వారి ద్విచక్ర వాహనాలు,ఆటోల ఆర్ సి,ఇన్సూరెన్స్,డ్రైవింగ్ లైసెన్స్ లు చెక్ చేశారు. సరైన ధృవపత్రాలు లేని,నెంబర్ ప్లేట్ లేని 26 ద్విచక్ర వాహనాలు,4 ఆటోలను గుర్తించి వాటిని అక్కడికక్కడే ఫైన్ వేసి సరిచేశారు.నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు.ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ ను ఉద్దేశించి మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి,స్థానిక ప్రజలకు సైబర్ క్రైమ్,గంజాయి నియంత్రణ,సీసీ కెమెరాల ప్రాముఖ్యత ట్రాఫిక్ రూల్స్,కొత్త చట్టాలపై అవగాహన,మూఢ నమ్మకాల గురించి అవగాహన కల్పించారు.అదేవిధంగా ఎవరైనా వాహనదారులు హెల్మెట్ తప్పకుండా పెట్టుకోవాలని,ట్రాఫిక్ నిబంధనలను గురించి వివరించారు. గ్రామంలో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ లో భాగంగా గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న దుర్గం సూర్య ప్రకాష్, రామటెంకి అర్జున్ లను పట్టుకొని వారిపై ఎక్సైజ్ కేసులు నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి కాసిపేట్ దేవపూర్ రామకృష్ణాపూర్,ఎస్సైలు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

**రైతులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయండి**

**తహశీల్దార్ సతీష్ కుమార్**



**మందమర్రి,ఏప్రిల్22(సూర్యరేఖ)** భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి (ఆర్ఓఆర్) చట్టంపై సండ్రోన్ పల్లి వద్ద గల రైతు వేదికలో బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు మండల తహశీల్దార్ పనకంటి సతీష్ కుమార్ మంగళవారం తెలిపారు.ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ హాజరు కానున్నారని తెలిపారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూ భారతి చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించడంతో పాటు కొత్త చట్టంలోని ప్రయోజనాలను వివరించి,సందేహాలను నివృత్తి చేయనున్నట్లు తెలిపారు.రైతులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహశీల్దార్ సతీష్ కోరారు.

## ప్రజల దాహార్తి తీరుస్తున్న వెంకట్రావు



**కామారెడ్డి,ఏప్రిల్22(సూర్య రేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో 35 వ వార్డు 12 వ వార్డులలో గత 20 రోజులుగా ప్రజలు మంచినీటితో ఇబ్బంది పడుతున్నారని విషయం తెలుసుకున్న కామారెడ్డి జిల్లా ఆర్య క్షత్రియ సంఘం జిల్లా అధ్యక్షులు సర్పంచుల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షులు నిట్టు వెంకట్రావు స్పందించారు.వాటర్ ట్యాంకర్ ద్వారా ప్రజలకు మంచినీటిని అందించి ప్రజల దాహార్తిని తీరుస్తున్నారు.ఎటువంటి అధికారం లేకున్నా ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో మంచినీటి సరఫరా చేస్తున్న వెంకట్రావును వార్డు ప్రజలు అభినందించారు.

# సోషల్ మీడియా, ఏఐపై అప్రమత్తంగా ఉండాలి







**త్వరలో హైదరాబాదులో జాతీయ సదస్సు..**
**అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు జారీ...**
**తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి**

**రామాయంపేట,ఏప్రిల్ 22 (సూర్యరేఖ)** మీడియా భవిష్యత్ కు ప్రశ్నార్థకంగా సోషల్ మీడియా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ పట్ల అప్రమత్తంగా ఉండాలని,దీనిపై త్వరలో హైదరాబాదులో జాతీయస్థాయి వర్క్ షాప్ ను నిర్వహిస్తామని తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కే.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం నాగర్ కర్నూలు జిల్లా సోమశిలలో రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అధ్యక్షతన జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సీ మూలంగా భవిష్యత్తులో మీడియా రంగంలో మ్యాన్ పవర్ లేకుండా చేసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కల్పితాలతో ఏఐ సమాజాన్ని తప్పుదోవ పట్టించే ప్రమాదం పొంచి ఉందని,దీనిపై జర్నలిస్టులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.సోషల్ మీడియా విప్లవం భావ ప్రకటన స్వేచ్ఛకు మంచి వేదిక అయినప్పటికీ దానిని అడ్డుపెట్టుకొని కొన్ని శక్తులు అలజడి సృష్టించడం సహించరానిది అన్నారు. రాజ్యాంగం భావ ప్రకటన స్వేచ్ఛ కల్పించిందే కానీ ఇతరుల స్వేచ్ఛను హరించే హక్కు ఇవ్వలేదన్నారు.గత ప్రభుత్వం రూపొందించిన అక్రిడిటేషన్ జీవో అప్రజాస్వామికంగా ఉందని కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ఆ జీవను రద్దు చేస్తూ గదా అక్టోబర్ మాసంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందన్నారు.దీంతో కొత్త మార్గదర్శకాలు రూపొందించేందుకు కమిటీ వేశామని,అంతేకాకుండా ఆ కమిటీ నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందన్నారు. త్వరలో దీనికి సంబంధించిన జీవో విడుదల కాను ఉందని ఆయన స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ కార్డుల విషయంలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఎవరు నమ్మవద్దని,ఈ విషయమై ఎవరు ఆందోళన చెందవద్దని,అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు అవుతాయని ఆయన తెలిపారు. అక్రిడిటేషన్ కమిటీలను కూడా త్వరలోనే ఏర్పాటు చేస్తామని చెప్పారు.



**ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారం..**

ఉద్యమాలతోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఐజేయు స్టీరింగ్ కమిటీ మెంబర్ దేవులపల్లి అమర్ అన్నారు.ప్రభుత్వాలు ఏవైనా జర్నలిస్టుల పక్షపాతిగా,జర్నలిస్టుల సంక్షేమం కోసం గత 65 ఏళ్లుగా పోరాడుతున్న చరిత్ర తమ సంఘానికే ఉందని అన్నారు.సంఘ నాయకులకు ప్రభుత్వ పదవులు వచ్చినంత మాత్రాన,సంఘ ప్రయోజనాల కోసం కాదని ఆ పదవుల బాధ్యతలు వేరుగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు.

**టీయూడబ్ల్యూజే ఐజేయు ఏ ప్రభుత్వానికి,ఏ పార్టీకి అనుకూలం కాదు..**

టీయూడబ్ల్యూజే (ఐజేయూ) ఏ ప్రభుత్వానికి,ఏ పార్టీకి అనుకూలం కాదని,జర్నలిస్టుల సంక్షేమమే ఏకైక లక్ష్యమని రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ స్పష్టం చేశారు.జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇండ్లు ఇళ్ల స్థలాలు,హెల్త్ కార్డులు,అక్రిడిటేషన్ కార్డులు,ఉచిత విద్య తదితర సమస్యలపై ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు.తమ సంఘం వినతి మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మెడికవర్ ఆసుపత్రుల్లో ఉండే ఆర్థోపెడిక్,గుండె,కిడ్నీ సంబంధిత వ్యాధులకు హెల్త్ కార్డులపై చికిత్స చేసేందుకు ఆసుపత్రి యాజమాన్యం నిర్ణయించడం అభినందనీయమని అన్నారు.గత కార్యవర్గ సమావేశం అనంతరం చేపట్టిన కార్యకలాపాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.రామనారాయణ నివేదిక సమర్పించారు.ఈ సమావేశంలో ఐజేయూ కార్యదర్శి వై నరేందర్ రెడ్డి,జాతీయ కార్యవర్గ సభ్యులు నగునూరి శేఖర్,టీయూడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కే రాములు, ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్,గాడిపల్లి మధుగౌడ్,పైసల్ అహ్మద్, రాష్ట్ర కార్యదర్శులు గుండ్రాతి మధుగౌడ్,వరకాల యాదగిరి కే.శ్రీకాంత్ రెడ్డి,కోశాధికారి మోతే వెంకటరెడ్డితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కూతురు రాజిరెడ్డి,డి.జి.శ్రీనివాస శర్మ రవీందర్, సురేందర్ తో పాటు ప్రత్యేక ఆహ్వానితులు హాజరయ్యారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించిన నాగర్ కర్నూల్ జిల్లా శాఖను రాష్ట్ర కార్యవర్గం అభినందించింది.

**తీర్మానాలు..**

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర మంత్రులందరికీ యుద్ధ ప్రాతిపదికన వినతి పత్రాలు అందించాలని సమావేశం తీర్మానించింది.

సంఘ సంస్థాగత కార్యకలాపాలను మరింత పటిష్టం చేయడానికి రాష్ట్ర బాధ్యులను జిల్లా ఇన్చార్జిలుగా నియమించాలని కార్యవర్గం నిర్ణయించింది. టీయూడబ్ల్యూజే (ఐజేయు)కు అనుబంధంగా ఉన్న ప్రెస్ క్లబ్ ల కార్యకలాపాలను పరిశీలించేందుకు గాను ఆరుగురు సీనియర్లతో కమిటీ ఏర్పాటు చేయాలని కార్యవర్గం నిర్ణయించింది. ఆర్టీసీ బస్సుల్లో జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసింది.

## గుర్రపు డెక్కపై జిహెచ్ఎంసి యుద్ధం






**అత్తాపూర్ మూసిలో గుర్రపు డెక్కన్ తొలగించే కార్యక్రమం ప్రారంభం..**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 22** గుర్రపు డెక్కపై జిహెచ్ఎంసి యుద్ధం మూడు నెలలపాటు స్పెషల్ ఆపరేషన్ మూసీ నదిని కబలిస్తున్న గుర్రపు డెక్క నిర్మూలనకు జిహెచ్ఎంసి అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు.ప్రజల పాలిట శాపంగా మారిన దోమల ఉత్పత్తికి మూలమైన గుర్రపు డెక్కను పూర్తిగా తొలగించడానికి సుదీర్ఘమైన ప్రణాళికతో పనులు ప్రారంభించారు అత్తాపూర్ డివిజన్ నుంచి మొదలుకొని మలక్ పేట వరకు మూసికి ఉత్తర,దక్షిణ దిక్కుల లో హిటాచిలతో గుర్రపు డెక్కన్ తొలగించే కార్యక్రమం సోమవారం నుంచి మొదలైంది. దీనికి తోడు దోమల గుడ్ల ఉత్పత్తిని నివారించడా నికి డ్రోన్ల సహాయంతో యాంటీ లార్వల్ల ఆపరే షన్ చేస్తున్నారు. అత్తాపూర్ డివిజన్ పరిధిలో ప్రారంభమైన ఈ గుర్రపు డెక్క ఆపరేషన్ ను ఎంటమాలజీ విభాగం అధికారీ నామాల శ్రీనివా స్ తో పాటు సహాయ అధికారులు లక్ష్మీనారాయ ణ, ఉదయ్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గుర్రపు డెక్క తొలగింపు ఆపరేషన్ మూడు నెలల పాటు నిరంతరంగా కొనసాగుతుందని చార్మినార్ జోనల్ కమిషనర్ వెంకన్న వెల్లడించా రు.పౌర సంఘాల అభ్యర్థులను మన్నించి యుద్ధ ప్రాతిపదికన గుర్రపుటేక తొలగింపు కార్యక్రమం చేపట్టినందుకు లక్ష్మీరామ్ హరన్ అసోసియేషన్ ప్రతినిధులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రమాణ స్వీకార మహోత్సవం విజయవంతం చేయండి

నర్సా గౌడ్



**కామారెడ్డి,ఏప్రిల్22(సూర్య రేఖ)** ఈనెల 24 న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని రేణుక దేవి కళ్యాణ మండపంలో క్రేడ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అధ్యక్షులు నర్సా గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కామారెడ్డి భారతీయ జనతా పార్టీ శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి కామారెడ్డి మాజీ శాసనసభ్యులు గంప గోవర్ధన్ హాజరవుతున్నట్లు నర్సా గౌడ్ తెలిపారు.కావున ఆత్మీయ సోదరులు రియల్ ఎస్టేట్ డెవలపర్స్ హాజరై ప్రమాణ స్వీకారం మహోత్సవం విజయవంతం చేయాలని నర్సా గౌడ్ తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో శ్రీ మేధా విద్యార్థుల ప్రభంజనం..


ఇంటర్‌లో మెరిసిన విద్యార్థులు.





**రాజేంద్రనగర్,ఏప్రిల్ 22** రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాలలో అత్తాపూర్ శ్రీ మేధా జూనియర్ కాలేజ్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. శ్రీ మేధా కాలేజ్ విద్యార్థులు అత్యద్భుతమైన ఫలితాలు సాధించారని విద్యాసంస్థల ఛైర్మన్ అయ్యన్న బాబు తెలిపారు.కళాశాలలో మంగళవారం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఫలితాల వివరాలను వెల్లడించారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో అధితి 993 మార్కులు సాధించింది. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాలలో సయ్యద్ నీదా షమీన్ కు 492 మార్కులు,కార్తీక్ 487,భవేష్ చౌదరి 466,శబ్నం ఖైర్వ432 మార్కులు సాధించారని చెప్పారు.రాజేంద్రనగర్ లో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోవటంతో పాటు అత్యద్భుతమైన ఫలితాలు సాధించటానికి నిదర్శనమని తెలియజేశారు.ఓవరాల్ గా 95% ఉత్తీర్ణత సాధించామని తెలిపారు.ఈ ఫలితాలను సాధించిన విద్యార్థులకు సిబ్బందికి అభినందనలు, తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్స్ రమేష్ బాబు,ప్రిన్సిపల్ సుజాత,ప్రవీణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## జన్నారం పోలీసులకు చిక్కిన గాంజా రవాణాదారులు



**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,ఏప్రిల్22 (సూర్య రేఖ)** నిషేధిత గంజాయిని తరలిస్తున్న నలుగురిని పోలీసులు పట్టుకున్నారు. వివరాల ప్రకారం. మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ఇందన్ పెల్లి గ్రామంలో మంగళవారం అటవీశాఖ తనిఖీ కేంద్రం వద్ద పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా నలుగురు వ్యక్తులు రెండు బైకులపై వచ్చి పోలీసులను చూసి భయపడి పారిపోవడానికి ప్రయత్నిస్తుంచారు. దీంతో జన్నారం ఎస్సై రాజా వర్ధన్ తన సిబ్బందితో చాకచక్యంగా రెండు బైక్లపై పారిపోవడానికి సిద్ధంగా ఉన్న నలుగురు వ్యక్తులను పట్టుకొని తనిఖీ చేయగా వారి వద్ద 1.20 కిలో గ్రాముల నిషేధిత గంజాయి దొరికినట్లు,దాని విలువ సుమారు రూ.50 వేలు ఉంటుందని తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని ఆశతో వినయ్ కు పరిచయం ఉన్న కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరా మేరి ప్రాంతానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర రూ.5 వేలకే కిలోపావు నిషేధిత గంజాయిని కొనుగోలు చేసి జన్నారం మండలంలోని చుట్టుపక్కల గ్రామాలకు అవసరం ఉన్నవారికి ఎక్కువ ధరకు అమ్మి డబ్బులు సంపాదించవచ్చని ఆశతో కొన్ని రోజులుగా ఈ దందాచేస్తున్నట్లు వారి పోలీసుల విచారణలో తెలిసింది.జానోజు రాజేష్,గాంధీనగర్ పొనకల్ జన్నారం సయ్యద్ సమీర్,గాంధీనగర్ పొంగల్ జన్నారం ఆకుల బాలాజీ,రేండ్లగూడ మందపల్లి ఎనగందుల వినయ్ లపై కేసు నమోదు చేసి హెూండా షైన్,హెూండా యాక్టివా,నాలుగు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు జన్నారం ఎస్సై రాజ వర్ధన్ తెలిపారు.

# ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివి







**ప్రజల గుండెల్లో చెరగని ముద్ర..**


**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 22** తుది శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పరితపించిన మాజీ హెూం,విద్యాశాఖ మంత్రి స్వర్గీయ పట్లోళ్ల ఇంద్రారెడ్డి సేవలు మరువలేనివని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు.ఇంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా మంగళవారం డైరీ ఫామ్ చౌరస్తాలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో పట్లోళ్ల కార్తీక్ రెడ్డి హాజరై ఇంద్రారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పట్లోళ్ల కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాలకు బాసటగా..నిస్సహాయులకు నీడగా పేదలకు అండగా నిలిచిన ఇంద్రారెడ్డి పేదల గుండెల్లో చెరగని ముద్రగా నిలిచిపోయారని పేర్కొన్నారు.తరాలు మారినా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఘనత ఇంద్రారెడ్డికే దక్కుతుందని కార్తీక్ రెడ్డి అన్నారు. చేవెళ్ల ప్రజలకు పట్లోళ్ల కుటుంబం రుణపడి ఉంటుంది. రాజేంద్రనగర్ నియోజకవర్గం ప్రజలు పట్లోళ్ల కుటుంబానికి రాజకీయ జీవితాన్ని అందించారని చేవెళ్ల ప్రజలకు రుణపడి ఉంటామని.. జీవితాంతం రాజేంద్రనగర్ ప్రజలకు సేవలు చేస్తామని కార్తీక్ రెడ్డి అన్నారు.విద్యార్థి దశ నుంచి రాజకీయాలలో ఉంటూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసినట్లు తెలిపారు.ఎంతోమంది యువతకు నాయకత్వ లక్ష్యాన్ని నేర్పించిన ఘనత స్వర్గీయంద్రారెడ్డికే దక్కిందన్నారు.రెండవ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని తెరపైకి తీసుకువచ్చి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. స్వర్గీయ ఇంద్రారెడ్డి ఆశయాల కోసం ఆయన సతీమణి రాష్ట్ర మాజీ హెూంశాఖ విద్య మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు కృషి చేస్తున్నారన్నారు.స్వర్గీయ ఇంద్రారెడ్డి ఆశయాల కోసం ఆయన సతీమణి రాష్ట్ర మాజీ హెూం శాఖ, విద్య మంత్రి మహేశ్వరం శాసన సభ్యురాలు కృషి చేస్తున్నారన్నారు.రాజేంద్రనగర్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా నిలిచిన నేత ఇంద్రారెడ్డి అన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చిన ముందుండి పోరాడిన నాయకుడన్నారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కార్పొరేటర్ పొడవు అర్చన జయప్రకాష్,పోరెడ్డి ధర్మారెడ్డి ఎస్.వెంకటేష్ కురుమ,వనం శ్రీరామ్ రెడ్డి, మొహమ్మద్ జహీరుద్దీన్,జీవన్ దాస్,చిత్తారి,కొత్త రాజశేఖర్ రెడ్డి,సోమ శ్రీనివాస్ గుప్తా దుర్గేష్ రాజేష్ యాదవ్,రమేష్ చారి,డి.రమేష్ ముదిరాజ్ అప్పారెడ్డి ముఖేష్,పుప్పాల లక్ష్మణ్,బద్దం శ్రీకాంత్ రెడ్డి,నాగని సురేష్,కొంపల్లి జగదీష్ లక్ష్మిరాజ్ ముక్రం ఖాన్,నరేష్ యాదవ్,సూర్యం,వీర్లపల్లి నవీన్,పచ్చ శ్రీనివాస్,సురేష్ ముదిరాజ్,అరుణ్ ముదిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కట్టడాలపై అధికారులు కన్నెర్ర









**పోలీసు బందోబస్తు మధ్య..ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీలో అక్రమ నిర్మాణాలు కూల్చివేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు**

**రాజేంద్రనగర్,ఏప్రిల్ 22 (మనం న్యూస్):** అక్రమ నిర్మాణాలపై అధికారులు కన్నెర్ర చేశారు. రెసిడెన్షియల్ ఏరియాలో కమర్షియల్ నిర్మాణాలతో పాటు గోడౌన్లకు కోసం పెద్దపెద్ద షెడ్లను నిర్మిస్తున్న నిర్మాణాలపై రాజేంద్రనగర్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఉక్కు పాదం మోపారు.వివరాల్లోకి వెళితే రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఇందిరా గాంధీ హౌసింగ్ సొసైటీలో ఇలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఆరు షెడ్లను పోలీసు బందోబస్తుతో రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ కె.రవికుమార్ ఆదేశాలతో మంగళవారం రాజేంద్రనగర్ జిహెచ్ ఎంసి అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీధర్ ఆధ్వర్యంలో కూల్చివేతనం చేశారు.జిహెచ్ఎంసి ఆదాయానికి భారీ గండి కొడుతున్నా నిర్మాణాలను జెసిబిల సహాయంతో కూల్చివేశారు.భారీ పోలీసు బందో బస్తు మధ్య కూల్చివేతలు కొనసాగాయి. జీహెచ్ఎంసీ అధికారుల కూల్చివేతలపై ప్రజల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.

**-అక్రమ నిర్మాణాలను ఉపేక్షించేది లేదు..**

**ఎసిపి శ్రీధర్..**

రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల ఉపేక్షించేది లేదని పట్టణ ప్రణాళిక విభాగం ఏసిపి శ్రీధర్ తెలిపారు.జిహెచ్ఎంసి అనుమతి లేకుండా ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతి లేకుండా షెడ్ల నిర్మాణం చేపట్టారని గతంలో ఫిర్యాదు రావడంతో నోటీసులు ఇవ్వడం జరిగింది అయినా అక్రమ నిర్మాణదారులు నోటీసులకు ఎలాంటి వివరణ ఇవ్వకపోవడంతో షెడ్లను పూర్తిగా కూల్చి వేయడం జరిగిందన్నారు. అనుమతి లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టి నష్టపోవద్దని,నిర్మాణం చేపట్టాలంటే జిహెచ్ఎంసి నుండి అనుమతి తీసుకొని నిర్మించుకోవాలన్నారు. కూల్చివేసిన ప్రాంతంలో మళ్లీ నిర్మాణాలు చేపడితే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## యువ తరానికి ఆదర్శనీయుడు ఇంద్రారెడ్డి

**మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**




**రాజేంద్రనగర్,ఏప్రిల్22(సూర్యరేఖ)** ఉస్మానియా విద్యార్థి నాయకుడు తెలంగాణ మలిదశ ఉద్యమ నేత,నేటి యువ తరానికి ఆదర్శంగా నిలిచిన జననేత పట్లోళ్ళ ఇంద్రారెడ్డి అని మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు.మంగళవారం ఇంద్రారెడ్డి వర్ధంతి సందర్భంగా కిస్మత్పూర్,కౌకుంట్లలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఇంద్రారెడ్డికి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...ఇంద్రారెడ్డి హెూంమంత్రిగా అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కుంభగల్ల ధనరాజ్ గుట్టమీది నరేందర్,అందె లక్ష్మణ్ రావు,ఉపేంద్రనాథ్ రెడ్డి,ఏర్పుల శ్రీకాంత్,సంఘం శ్రీకాంత్,గోరుకంటి విఠల్,రామ సుబ్బారెడ్డి,మల్యాద్రి నాయుడు,సుమనళిని,దేవేందర్,షేక్ ఆరిఫ్,రేఖ,మహమ్మద్ అక్రం మౌనేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు రిమాండ్ 14 రోజుల జైలు శిక్ష




**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో,ఏప్రిల్22(సూర్య రేఖ)** ఈ నెల 4 వ తేదీన ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతూ పట్టుపడగా అక్రమ రవాణాను అడ్డుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రుబీనాపై దాడి చేసిన ఇద్దరు అన్నదమ్ములు ఎజాజుద్దీన్,రియాజుద్దీన్ పై ఈనెల 7న కేసు నమోదు చేసి జన్నారం ఎస్సై రాజవర్ధన్ కోర్టుకు హాజరు పరచగా లక్షటి పేట్ జడ్జి 14 రోజుల రిమాండ్ విధించారు.తదుపరి ఇదే దాడిలో ఫారెస్ట్ అధికారులు మంగళవారం 14/4 పిఓఆర్ నెంబర్ అటవీశాఖ సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేయగా లక్షెట్టిపేట జడ్జి అసదుల్లా కేసు విచారించి ఎజాజుద్దీన్,రియాజుద్దీన్ లను మంగళవారం రిమాండ్ కు పంపి మళ్లీ 14 రోజుల జైలు శిక్ష విధించినట్లు ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

## కార్యకర్తలను కాపాడుకుంటాం..

**ఎవరు భయపడొద్దు అండగా ఉంటా..**

**నర్సింగరావును పరామర్శించిన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**రామాయంపేట,ఏప్రిల్22(సూర్యరేఖ)** బిఆర్ఎస్ కార్యకర్తల జోలికి వస్తే సహించబోమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.ఈ మేరకు మంగళవారం బిఆర్ఎస్ కార్యకర్త నర్సింగరావును పోలీసులు కొట్టారని వచ్చిన వార్తల నేపథ్యంలో కేటీఆర్ స్వగృహానికి వచ్చిన నర్సింగరావును పరామర్శించడం జరిగింది.కార్యకర్తల జోలికి వస్తే ఎట్టి పరిస్థితిలో సహించబోమని ఆయన స్పష్టం చేశారు.కక్షపూరిత ధోరణితో కాంగ్రెస్ ప్రభుత్వం వెళితే తాము అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా అలాగే తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు.కార్యకర్తలు తమకు సైనికుల వంటి వారని కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ సైనికులను రెచ్చగొడితే తగిన పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.ఈ విషయంలో కేసీఆర్ సైతం తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని త్వరలోనే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మణికొండలో బీఆర్ఎస్ పార్టీ తరపున సమస్యల పరిష్కారానికి చొరవ



మణికొండ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ



**మణికొండ,ఏప్రిల్22(సూర్యరేఖ)** మణికొండలో బీఆర్ఎస్ పార్టీ తరపున సమస్యల పరిష్కారానికి గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని మణికొండ మున్సిపాలిటీ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ అన్నారు.భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా మంగళవారం సెక్రటేరియట్ కాలనీ అంతర్గత వీధి నెంబర్ 8 లో సందర్శించారు.ఈ మేరకు నందనా రెసిడెన్సీ ముందు గత కొంతకాలంగా ఎల్టీ విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా ఉన్నాయని పరిష్కరించాలన్నారు. అంతేకాకుండా సమయపాలన లేని విద్యుత్ కోతలు ప్రమాదకరంగా విద్యుత్ వైర్ల సమస్యలు వేధిస్తున్నాయన్నారు.అంతేకాకుండా ఆర్సీసీ రోడ్డు వేసేటప్పుడు డ్రైనేజ్ లైన్లు క్రిందికి,రోడ్డుమో పైకి వేశారన్నారు.దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని వివరించారు.వీధి శుభ్రతకు మున్సిపల్ అధికారులు ప్రాధాన్యత ఇవ్వడం లేదని వారానికి ఒకసారి కూడా వీధులను శుభ్రం చేయడం లేదన్నారు. ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని అందుకు కారణమైన అమ్మవారి ఆలయం ఎదురుగా బార్,వైన్స్ లను వెంటనే తరలించాలని తెలిపారు. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కుంబగళ్ళ ధనరాజ్,గుట్టమీది నరేందర్,ఉపేంద్రనాథ్ రెడ్డి బుద్ధోలు బాబు గోరుకంటి విఠల్ సుమనళిని కోడిచెర్ల దేవేందర్ శ్రీనివాస్ చారి,బిట్లుగా రాజు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక

## రాష్ట్ర రెవెన్యూ,సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**కామారెడ్డి,ఏప్రిల్22(సూర్యరేఖ)** పేదల సొంతింటి కల నిజం చేసే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం మొదటి విడత లబ్ధిదారుల ఎంపికను అధికారులు పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ,సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ సచివాలయం నుంచి రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి,పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిషోర్,హౌసింగ్ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ గౌతమ్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్లు,భూ భారతిపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..పేదవాడు సొంత ఇండ్లు నిర్మించుకునేందుకు ప్రజా ప్రభుత్వం రూ.5 లక్షల రూపాయలను ఉచితంగా సబ్సిడీ కింద అందిస్తుందని,దేశంలో మరే రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున సాయం అందడం లేదని,మిగిలిన రాష్ట్రాల్లో లక్షన్నర నుంచి రూ.3 లక్షల వరకు ప్రభుత్వాలు సహాయం చేస్తుంటే తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.ఐదు లక్షల రూపాయలను అందిస్తుందని మంత్రి తెలిపారు.ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని,ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతి పర్యవేక్షించేందుకు నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు.మనకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు,జనాభా ఆధారంగా గ్రామాలకు,మున్సిపల్ వార్డులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు పూర్తి చేయాలని అన్నారు.గ్రామాలు,మున్సిపల్ వార్డులో ఉన్న ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇందిరమ్మ ఇండ్లకు అర్హుల జాబితా ఎంపిక చేయాలని,ఇందిరమ్మ కమిటీ ఆమోదించిన ప్రతి 200 ఇండ్లకు ఒక ప్రత్యేక అధికారిని నియమించి ఏప్రిల్ 30లోపు మరోసారి ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి నాణ్యతతో పారదర్శకంగా జరగాలని,ఇందిరమ్మ కమిటీలు అందించిన జాబితాలో ఎవరైనా అనర్హులు ఉంటే మంజూరు చేసే జాబితా నుంచి తొలగించాలని అన్నారు.ప్రతి మండలంలో ఎంపిక చేసిన పైలెట్ గ్రామంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో బేస్మెంట్ లెవల్ పూర్తి చేసుకున్న వారికి మొదటి విడత కింద రూ.లక్షను ఇటీవలే విడుదల చేశామని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు పెద్ద సంఖ్యలో అందిస్తున్న నేపథ్యంలో ఎక్కడ సామాగ్రి ధరలు అనుభవంగా పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,వ్యాపారులు ఎక్కడ కృత్రిమ కొరత సృష్టించకుండా చూడాలని మంత్రి పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత రాకుండా చూడాలని,బలహీన వర్గాల ఇంటి నిర్మాణానికి ఉచితంగా సరఫరా చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలు ఉన్నందున,ప్రతి మండల కేంద్రంలో ఇసుక అందుబాటులో పెట్టాలని మంత్రి తెలిపారు.మండలంలో నిర్మించిన మోడల్ ఇండ్లు,నమూనాలను లబ్ధిదారులకు చూపించాలని మంత్రి అధికారులకు సూచించారు.పేదలకు ఇంటి నిర్మాణంలో ప్రతి దశలోను అధికారులు సహాయం అందించాలని మంత్రి పేర్కొన్నారు.వర్షాకాలం ప్రారంభం కంటే ముందే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించాలని అన్నారు.రూ.5 లక్షల వరకు సబ్సిడీ ఇస్తున్నందున అత్యంత నిరుపేదలకు మొదటి విడతలో ఎంపిక చేయాలని అన్నారు.సివిల్ ఇంజనీరింగ్ లో అత్యుత్తమ మార్కులు వచ్చిన యువకులను తాత్కాలిక ప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఇంజనీర్లుగా నియమిస్తున్నామని,వీరికి అవసరమైన శిక్షణ అందించి త్వరలోనే మండలాలకు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.ప్రతి మండలంలో జరిగే ఇందిరమ్మ ఇండ్ల పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేస్తూ సదరు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల సహాయం త్వరగా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాలలో స్లం ఏరియాలో జి౦3 మోడల్లో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించేందుకు వీలుగా లబ్ధిదారులు ముందుకు వస్తే రాబోయే విడతలలో చేపట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని మంత్రి సూచించారు.భూ భారతి చట్టం మన రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద 4 మండలాలలో ముందస్తుగా అమలు చేస్తున్నామని,రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాలలో ఈ చట్టంపై రైతులకు అవగాహన కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని మంత్రి సూచించారు.4 మండలాల్లో రెవెన్యూ సదస్సులు పూర్తిచేసుకున్న తర్వాత అందులో నుంచి వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి జిల్లాలో ఒక మండలం నుంచి తహశీల్దార్,డిప్యూటీ తహశీల్దార్ వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ప్రతి జిల్లాకు అవసరమైన సర్వే సామాగ్రి అందించడం జరుగుతుందని అన్నారు.భూ భారతి చట్టాన్ని క్షేత్రస్థాయిలో తూచా తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత కలెక్టర్లు,జిల్లా స్థాయి ఉన్నతాధికారులపై అధికంగా ఉంటుందని అన్నారు.ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణ ప్రజలకు భారం కాకుండా 25 శాతం రాయితీని అందించామని,దీనినే ముఖ్యమంత్రి ఏప్రిల్ నెలాఖరు వరకు పొడిగించామని అన్నారు.మరోసారి ఎల్ఆర్ఎస్ 25% రాయితీ గడువు పొడిగింపు మరొక్కసారి ఉండదని,ఈ అంశాన్ని ప్రజలకు విస్తృతంగా తీసుకుని వెళ్లి,ఆమోదం పొందిన దరఖాస్తుల ఫీజులు వసూలు చేసి క్రమబద్ధీకరణ ప్రక్రియ పూర్తి చేయాలని మంత్రి సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ..జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్ కింద లింగంపేట్ మండలంలో భూ భారతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని,మండలంలో 23 రెవిన్యూ గ్రామాలు ఉన్నాయని,నేటి వరకు 8 గ్రామాల్లో సదస్సులు నిర్వహించామని తెలిపారు.ఈ సమావేశాల్లో పలు సమస్యలపై 810 దరఖాస్తులు రావడం జరిగిందని కలెక్టర్ వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్,చందర్ నాయక్,సబ్ కలెక్టర్ కిరణ్మయి,జిల్లా అటవీ అధికారిణి నికిత,ఆర్డీఓలు వీణ,మన్నే ప్రభాకర్,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం

### మిషన్ భగీరథ నీటిలో చేప పిల్ల



**బెల్లంపల్లి,ఏప్రిల్22 (సూర్యరేఖ)** ఇంటింటికి స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మిషన్ భగీరథ నీరు కొందరు అధికారుల నిర్లక్ష్యం వలన ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందడంలేదు. ఇందుకు ఉదాహరనే తాండూరు మండలం కాసిపేట గ్రామంలో మంగళవారం ఉదయం ఎస్సి కాలనీ (కోటర్స్) ట్యాన్కు నుంచి సరఫరా అయిన భగీరథ నీరు పూర్తిగా కలుషితమైంది.నల్ల నీటిలో చేప పిల్ల రావడంతో ప్రజలు అవాక్కయ్యారు.అయితే వాటర్ ట్యాన్కు శుభ్రం చేయకపోవడం,అలాగే గత 15 రోజులుగా బోయపల్లి బోర్డ్ వద్ద పైప్‌లైన్ పగిలి మురికి నీరంతా పైపుల్లోకి చేరడంతో సమస్య ఉత్పన్నమైనట్లు తెలుస్తుంది.తక్షణమే జిల్లా అధికారులు స్పందించి లీకేజీ మరమ్మత్తులు చేపట్టి వాటర్ ట్యాన్కును శుభ్రం చేసి స్వచ్ఛమైన త్రాగు నీటిని అందించాలని ప్రజలు వేడుకుంటున్నారు.

## సిఆర్ పి కుటుంబాలకు ఆర్థిక సహాయం



**చేగుంట,ఏప్రిల్22(సూర్య రేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలం గత ఫిబ్రవరిలో విధి నిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదంలో మరణించిన చేగుంట మండల పరిధిలోని మక్కరాజ్ పేట సీఆర్పీలు దేవసోత్ రమేష్,ఎర్ర శ్రీనివాస్ కుటుంబాలకు మండల విద్యాధికారి నీరజ సహకారంతో అన్ని ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు స్పందించిన మండల ఉపాధ్యాయుల రూ.3 లక్షల విరాళాల రూపంలో ఇచ్చి ప్రమాద బాధితుల పిల్లల పేరిట సుకన్య యోజన కింద ఖాతా తీసి అందించి తనవంతు సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నీరజ,మక్కరాజ్ పేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అమరశేఖర్ రెడ్డి,వెంకట్రామిరెడ్డి,పాండు అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు గజగట్ల నాగరాజు మనోహర్ నరసింహారావు వెంకటేష్ మనిరాం,తిరుపతి రెడ్డి,పెంటాగౌడ్,సిద్దిరెడ్డి,విజయ సేన రెడ్డి,రామకృష్ణ సియర్పి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో ప్రతిభ చాటిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు




**రామాయంపేట,ఏప్రిల్22(సూర్య రేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాలలో మంగళవారం ఇంటర్ ఫలితాలలో ప్రతిభ చాటారు.సెకండ్ ఇయర్ గ్రూప్ లో ఎన్.పూజ 991/1000 (ఎంపీసీ) బి.పూజ 989/1000 (బైపీసీ),మొదటి సంవత్సరంలో ఎంపీసీ గ్రూప్ లో బీ.ప్రతీక్ష 453/470, బైపీసీ గ్రూప్ లో నవీన 453/470 లో ప్రతిభ చాటారు.జూనియర్ ఇంటర్ 78.87, సీనియర్ ఇంటర్ 81.15 ప్రతిభ కనబరచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ సంధ్యారాణి,వైస్ ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి,ఉపాధ్యాయుల బృందం అభినందనలు తెలిపారు.

# మైలార్ దేవ్ పల్లిలో ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి





బీజేపీ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఏప్రిల్22(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్ అభివృద్ధికై నిరంతరం కృషి చేస్తున్నట్లు డివిజన్ కార్పొరేటర్,బీజేపీ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.మంగళవారం మైలార్ దేవ్ పల్లి డివిజన్ ఆపోకాలనీలో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా సీసీ రోడ్ ప్రాంతాలను,అదేవిధంగా బస్తీ దవాఖాన ప్రహరీ గోడ,టాయిలెట్స్ నిర్మాణం మహిళా సంఘం కమిటీ హాల్ నిర్మాణం సమస్యను పరిష్కరించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. జీహెచ్ఎంసీ కాంట్రాక్టులతో మాట్లాడి అధికారులకు వీలైనంత త్వరగా పనులు ప్రారంభమయ్యే విధంగా చూడాలని అధికారులను తెలిపారు.స్థానిక ప్రజలకు ఇబ్బంది కలగకుండా అధికారులు త్వరితగతిన పనులు చేయాలని సూచించారు. స్థానికులు ఎదుర్కొంటున్న



సమస్యలను నేరుగా తన దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తోకల శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఏఈ నరసింహ మూర్తి,వర్క్ ఇన్స్పెక్టర్ హరీష్ సురేష్ రవి కుమార్ స్వామి లక్ష్మణ్ తిరుపతమ్మ పారిజాతం లక్ష్మి వెంకటేష్,ఎల్వీ రెడ్డి కృష్ణారెడ్డి తలారి చిన్న పాండు అనిల్ శంకర్ రెడ్డి శేఖర్ జోష్వా తదితరులు పాల్గొన్నారు.

# జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ తో ప్రజలకు కాంగ్రెస్ గొప్పతనాన్ని తెలియజేయాలి



రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్



**శంషాబాద్,ఏప్రిల్22(సూర్యరేఖ)** జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ తో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ గొప్పతనాన్ని తెలియజేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్ధాంతిలో జై బాపూ,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.సిద్ధాంతి చౌరస్తా నుంచి ర్యాలీగా బయలుదేరి కాలనీలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ,స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా,దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అరాచక పాలనను వివరించాలన్నారు. ఈ మేరకు ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేయాలని పిలుపునిచ్చారు.

## రామాంతపూర్ డివిజన్లో జై బాపు జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్ర




**ఉప్పల్,ఏప్రిల్22(సూర్యరేఖ):**రామాంతపూర్ డివిజన్ లో మంగళవారం రాత్రి రామంతపూర్ ఈస్ట్ శ్రీనివాస్పురం వివేక నగర్ లో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేశారు. ఏఐసీసీ, టీపీసీసీ,డిసిసి పిలుపు మేరకు,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు రామంతాపూర్ లో జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ పాదయాత్ర రామాంతపూర్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రామాంతపూర్ డివిజన్ కోర్డినేటర్ రామకృష్ణ పాదయాత్ర ప్రారంభానికి వారు వారి ఆశయాలను స్మరించుకుంటూ,రాజ్యాంగ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని ప్రకటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు,సమాన అవకాశాలు కల్పించే గొప్ప పత్రిక అన్నారు.ప్రజలు రాజ్యాంగ పరిరక్షణ కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ ప్రధాన కార్యదర్శి సుర్వి మురళి గౌడ్,రామంతాపూర్ డివిజన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్యాల జంగయ్య,భాస్కర్ బెస్త,గరిక సుధాకర్,మహిళా కాంగ్రెస్ నాయకురాలు గాయత్రి గౌడ్,మెంగా శోభ,సంతోషి,ఝాన్సీ,అనిత,శాంతి,సీమకళ్ళ జంగయ్య,విజయ్ కుమార్,అరుణ్,సాయి అశోక్,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ కార్యదర్శి తోట శంకర్,ఉప్పు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ మతిన్,స్వామి చిన్న,మహమ్మద్ సాదిక్,సూరి ఐకాన్ మధు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 24 న మున్సిపాలిటీ కార్యాలయంలో తై బజారు వేలం పాట




**రామాయంపేట,ఏప్రిల్22(సూర్య రేఖ)** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి మే 1 వ తేదీ నుంచి 2026 ఏప్రిల్ 31 వ తేదీ వరకు తైబజారు వసూలు చేయడానికి గురువారం మధ్యాహ్నం 12 గంటలకు పురపాలక సంఘ ఆవరణలో తై బజారు వేలము నిర్వహించబడుతుందని మున్సిపల్ కమిషనర్ ఎం.దేవేందర్ తెలిపారు.కావున ఆసక్తి గల వారు ఈ నెల 24 వ తేదీన ఉదయం 10 గంటల వరకు సంబంధిత డాక్యుమెంట్లు సమర్పించి ధరావత్తు చెల్లించాలన్నారు.తైబజారు వేలంలో పాట పాడేవారు సాల్వన్స్ సర్టిఫికెట్ రూ.10 లక్షలకు తక్కువ కాకుండా సమర్పించాలన్నారు.సర్టిఫికెట్ దాఖలు చేసిన వారు మాత్రమే వేలం పాటలో పాల్గొనడానికి అర్హులన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ సిసి రోడ్లు ప్రారంభించిన చెరుకు శ్రీనివాస్



**చేగుంట,ఏప్రిల్22(సూర్య రేఖ)** మెదక్ జిల్లా చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా మంజూరు అయిన రూ.8 లక్షలు,కిష్టాపూర్ లో రూ.10 లక్షల సిసి రోడ్ల పనులను దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,మండల కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్,మొజామిల్,ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు,కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్,మాజీ సర్పంచ్ రాంపూర్ కాశబోయిన భాస్కర్,మాజీ దుబ్బాక అసెంబ్లీ యువజన అద్యక్షులు సాయి కుమార్ గౌడ్,సీనియర్ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,కన్యరం కౌంశెట్టి సతీష్,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు స్వామి సంతోష్ యాదవ్ బోనాల గ్రామ అద్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యోగా,సూర్య నమస్కారాల విశిష్టతపై అవగాహన సదస్సు



**మందమర్రి,ఏప్రిల్22(సూర్య రేఖ)** మందమర్రి పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలోని విద్యార్థులకు యోగా,సూర్య నమస్కారాల విశిష్టతపై అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం మాంటిస్సోరి పాఠశాల కరస్పాండెంట్ పోలు శ్రీనివాస్ ప్రోత్సాహంతో నిర్వహించిన కార్యక్రమాని కి సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో నైపుణ్యమైన యోగ శిక్షణ ఇస్తున్న యోగా గురువు డ్రీమ్ యోగ సొసైటీ వ్యవస్థాపకులు ముల్కల్ల శంకర్,రాష్ట్ర యోగా ఛాంపియన్ ఎమ్మెస్సీ యోగ పట్టభద్రులు కొంపెల్లి రమేష్ లు పాల్గొని యోగాపై అవగాహనతో పాటు సూర్య నమస్కారాల విశిష్టతపై విద్యార్థిని విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..చిన్ననాటి నుండి విద్యార్థులు యోగా అభ్యాసం చేయటం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై విద్యార్థులకు వివరించారు. యోగ విద్యార్థుల శారీరక,మానసిక,ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని యోగ విద్యార్థుల ఒత్తిడిని తగ్గించి పనితీరును మెరుగుపరుస్తుందనీ,ప్రతీ ఒక్కరూ జీవితంలో యోగ,మెడిటేషన్ తో ఎన్నో అద్భుతాలు సృష్టించవచ్చని తెలిపారు.పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఉచితంగా నిర్వహించే యోగ శిక్షణ శిబిరాన్ని ఈ వేసవి సెలవుల్లో అందరూ సద్వినియోగ పరచుకొని,యోగ శిక్షణ తీసుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు మద్ది శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# జీవితంలో యాక్టర్‌వి కాలేవన్నారు

నేను జాతకాలను ఎక్కువగా నమ్మను కానీ అందరిలాగే మా అమ్మానాన్నలు కూడా వీటిని నమ్ముతారు. ఇండస్ట్రీలోకి రాకముందు నా జాతకం చూపిస్తే జీవితంలో నేను యాక్టర్‌ని అవ్వనని చెప్పారు. కానీ నేను అవన్నీ పట్టించుకోలేదు. నా మీద నమ్మకంతో ఇండస్ట్రీలోకి వచ్చాను. జాతకాలను కాకుండా చేసే పని మీద నమ్మకం పెట్టుకున్నాను. ఇప్పటికీ అదే ఫాలో అవుతాను' అన్నారు హీరో ప్రియదర్శి. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం 'సారంగపాణి జాతకం'. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీదేవీ మూవీస్ పతాకంపై శివలెంక కృష్ణ ప్రసాద్ నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 25న ఈ చిత్రం రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ప్రియదర్శి మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు.. 'సారంగపాణి జాతకం' సినిమా గతేడాది చివర్లో రావాల్సింది. కానీ కాస్త ఆలస్యంగా ఇప్పుడు ఏప్రిల్ 25న వస్తున్నాం. కోర్ట్ లాంటి హిట్ తరువాత మళ్లీ వెంటనే 'సారంగపాణి జాతకం' అని వస్తుండటం ఆనందంగా ఉంది. 'సారంగపాణి జాతకం' చిత్రంలో చూపించినట్టుగా కాదు కానీ.. నేను కొంత వరకు జాతకాలు నమ్ముతాను. ఇండస్ట్రీలో ఏదీ మన కంట్రోల్‌లో ఉండదు. మంచి సినిమాను చేయాలని ప్రయత్నిస్తాం. ఫలితం మన చేతుల్లో ఉండదు. ఈ మూవీని ఎప్పుడో రిలీజ్ చేద్దామని అనుకున్నాం. కానీ బిజినెస్ పరంగా, థియేటర్ల పరంగా అన్నీ లెక్కేసుకుని ఇప్పుడు ఏప్రిల్ 25న వస్తున్నాం.ఒకరి నమ్మకాల్ని ఇంకొకరి మీద రుద్దితే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో ఈ సినిమాలో చూపించాం. కామన్ మేన్ పాత్రల్ని పోషిస్తే ఎక్కువ మందికి రీచ్ అవుతుందని నా నమ్మకం. 'మల్లేశం' అయినా, 'సారంగపాణి' అయినా మన చుట్టు పక్కనే చూస్తాం. వారి జర్నీ చాలా పెయిన్ ఫుల్‌గా ఉంటుంది. 'మల్లేశం, బలగం, కోర్ట్, సారంగపాణి' ఇలా అన్నీ కూడా మన చుట్టూనే చూస్తుంటాం. ఇందులో జాతకాల్ని నమ్మే ఓ కుర్రాడి పాత్రను పోషించాను. ప్రస్తుతం నవ్వించడం అనేది చాలా కష్టమైన పని. ఇంద్రగంటి కామెడీ టైమింగ్ చాలా బాగుంటుంది. ఇలాంటి ఓ పాత్రను ఇంత వరకు నేను చేయలేదనిపిస్తోంది. ఇది చాలా కొత్తగా ఉండబోతోంది.



## వచ్చే జన్మలో ప్రభాస్‌కి తల్లి కావాలని ఉంది.. నటి కామెంట్స్ వైరల్

బాహుబలి సినిమాతో పాన్ ఇండియా స్టార్‌గా మారిన ప్రభాస్ ఆ తర్వాత సలార్, కల్కి వంటి సూపర్ హిట్ చిత్రాలతో ఫుల్ క్రేజ్ సంపాదించుకున్నారు. ఇప్పుడు ది రాజా సాబ్ అనే చిత్రం చేస్తున్నారు. ఈ మూవీలో సీనియర్ నటి జరీనా వహాబ్ కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జరీనా.. ప్రభాస్ పనితీరు, ఆయన నడవడికపై ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ ఎంతో మంచి వ్యక్తి అని, సెట్ లో అందరితో చాలా ఫ్రెండ్లీగా ఉంటాడంటూ చెప్పుకొచ్చింది. అంతేకాక వచ్చే జన్మలో ప్రభాస్‌కి తల్లి కావాలనే కోరిక నాకు ఉందని తెలియజేసింది. జరీనా వహాబ్ కు ప్రస్తుతం సూరజ్ పంచోలి అనే కుమారుడు ఉన్నాడు. అతను కూడా బాలీవుడ్ నటుడు. అయితే తనకు మరో జన్మ ఉంటే మాత్రం ఆ జన్మలో సూరజ్ తో పాటు ప్రభాస్ కూడా కొడుకుగా కావాలని ఆమె కోరుకుంటుంది. ప్రభాస్ చాలా అందమైన వ్యక్తి మాత్రమే కాదు ఆయన మనసు వెన్న అంటూ కూడా జరీనా చెప్పడం విశేషం. ఆమె చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. ది రాజా సాబ్ చిత్రంలో ప్రభాస్– జరీనా తల్లి కొడుకులుగా కనిపిస్తారు. ఇక ఇదిలా ఉంటే సెట్‌లో ప్రభాస్ ఎలా ఉంటాడో తెలియజేస్తూ జరీనా ఆసక్తికర కామెంట్స్ చేసింది. ప్రభాస్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ అయిన కూడా, షూటింగ్ చేసే సన్నివేశం లేనప్పుడు కూడా ప్రభాస్ సెట్‌లో ఉండటానికి ఎక్కువ ఇష్టపడతాడని జరీనా వహాబ్ తెలిపింది. విరామ సమయంలో కూడా ప్రభాస్ వానిటీ వ్యాన్ వద్దకు వెళ్లరని, సెట్ లోనే చుట్టూ తిరుగుతూ తోటి నటులతో సరదాగా ఉంటారని చెప్పుకొచ్చింది జరీనా. ఇక సెట్‌లో అందరిని డార్లింగ్ అని పిలుస్తూ, ఎవరికైన ఆకలిగా ఉంటే వెంటనే ఇంటి నుండి ఫుడ్ తెప్పించి స్వయంగా ఆయనే వడ్డిస్తారని కూడా తెలియజేసింది. ప్రభాస్ మంచి భోజన ప్రియుడు అని కూడా జరీనా పేర్కొంది. ఇక మారుతి దర్శకత్వం వహించిన 'ది రాజా సాబ్'లో ప్రభాస్ ద్విపాత్రాభినయంలో కనిపించనున్నారు. ఈ చిత్రం 2025 మే నెలలో విడుదల కానుంది.

## కీరవాణి నుండి చాలా నేర్చుకోవచ్చు.. తెలుసుకోకుండా తప్పుగా మాట్లాడవద్దు అన్న సింగర్



సింగర్ ప్రవస్తి రీసెంట్‌గా సునీత, చంద్రబోస్‌లతోపాటు కీరవాణిపై సంచలన ఆరోపణలు చేయడం మనం చూశాం. ముఖ్యంగా కీరవాణిపై కూడా పలు ఆరోపణలు చేయడంతో వివాదం మరింత ముదిరింది. కొన్ని టీవీ ఛానెల్స్ అయితే ప్రవస్తిని పిలిచి మరీ డిబేట్స్ పెడుతున్నారు. ఈ క్రమంలో తాజాగా మరో లేడీ సింగర్ హారికా నారాయణ్ స్పందిస్తూ.. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణిపై ప్రశంసలు కురిపించింది..ఓ టీవీ ఛానెల్‌లో తన వీడియో చూపించడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. కీరవాణి ఎలాంటి వారో తెలియజేసింది. హారిక నారాయణ తన ఇన్‌స్టాలో వీడియో పోస్ట్ చేయగా, ఇందులో తాను మాట్లాడుతూ.. నేను ప్రైవేట్ సాంగ్(వీక్షణ)ని ప్రమోట్ చేసుకుంటూ వీడియో పెట్టాను. దాన్ని టీవీలో చూపించి వ్యంగ్యంగా మాట్లాడటం అస్సలు నచ్చలేదు. వ్యక్తిగత ఫొటోలు, వీడియోలు ఎలా చూపిస్తారంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది హారికా.అయితే వీక్షణ అనే తన ప్రైవేట్ సాంగ్‌ని లెజెండ్ కీరవాణి చేతుల మీదుగా ఆయన ఆశీస్సులతో విడుదల చేయడం జరిగిందని, దీన్ని రీల్ కింద పోస్ట్ చేసినట్టు చెప్పుకొచ్చింది హారికా నారాయణ్. అయితే ఒక టీవీ ఛానెల్‌లో తన వీడియోని రాంగ్ కాంటెక్స్ట్ లో వినియోగించి దానిపై జడ్జ్ మెంట్ పాస్ చేయడం నాకు ఏ మాత్రం నచ్చలేదు. ఒక లెజెండరీ పర్సన్ ఒక చిన్న మ్యూజిక్ వీడియోని సపోర్ట్ చేయడం చాలా గొప్ప విషయం. ఆయన కొత్త వారిని ఎలా ఎంకరేజ్ చేస్తారనేదానికి ఉదాహరణగా చెప్పొచ్చు ఆ వీడియోలో కీరవాణిగారి ముందు నేను నిలుచోవడానికి కారణం ఆయన్ని తాను గురువులా భావించి ఇచ్చిన మర్యాద. కీరవాణి దగ్గర పనిచేసే ఏ సింగర్‌నైనా, ఏ మ్యూజీషియన్ ని అయినా అడగొచ్చు ఆయన ఎలాంటి వారు అనేది, ఆయన వ్యాల్యూస్ ఎలాంటివో, సాటి మనిషికి ఆయన ఇచ్చే రెస్పెక్ట్ ఎలా ఉంటుందో అని. మ్యూజిక్ మాత్రమే కాదు విలువలు, జీవితానికి సంబంధించి ఆయన వద్ద నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి. ఇది పూర్తిగా నా ఫీలింగ్. అలాంటి వ్యక్తి గురించి నిజం తెలుసుకోకుండా రాంగ్‌గా చెప్పడం నచ్చలేదు, అగౌరవంగా అనిపించింది. ఈ నెగటివిటీని ఇకపై ఆపేస్తారని భావిస్తున్నా అంటూ హారికా నారాయణ్ స్పష్టం చేసింది.



## అందుకే సినిమాలకు దూరం అయ్యాను : రంభ

ముప్పై ఏళ్ళ క్రితం 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాతో సినీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది స్టార్ హీరోయిన్ రంభ. ఫస్ట్ మూవీనే సూపర్ హిట్ కావడంతో రంభకు తిరుగులేని క్రేజ్ వచ్చింది. ఆ తర్వాత సూపర్ కృష్ణ, చిరంజీవి, సల్మాన్ ఖాన్, రజనీకాంత్, విజయ్, తదితర అగ్ర నటులతో నటించింది ఈ భామ. అయితే కొన్నేళ్లుగా సినీ రంగానికి దూరంగా ఉంటున్న ఆమె తాజాగా రీఎంట్రీకి సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. తాజాగా తాను సినిమాలకు ఎందుకు దూరం అయ్యాను అనే విషయాన్ని పంచుకుంది. పెళ్లి తర్వాత కెనడాలో సెటిల్ అయ్యానని తెలిపిన రంభ, తల్లిగా పిల్లల బాధ్యతల కారణంగా సినిమాలకు దూరమైనట్లు చెప్పారు. తనకు 14, 10 ఏళ్ల వయసు ఉన్న ఇద్దరు కుమార్తెలతో పాటు 6 ఏళ్ల కుమారుడు ఉన్నారని తెలిపింది. ప్రస్తుతం వారు తమ పనులు తాము చేసుకునే స్థితిలో ఉన్నారని వెల్లడించారు. సినిమాలపై తనకున్న ఆసక్తి గురించి తన భర్తకు తెలుసని, అందుకే మళ్లీ నటించాలన్న తన నిర్ణయాన్ని ఆయన సమర్థించారని రంభ తెలిపారు. ఇటీవల ఓ డ్యాన్స్ షోకు జడ్జిగా వ్యవహరించినట్లు చెప్పిన ఆమె, తొలుత భయపడినప్పటికీ, ఆ షో విజయవంతంగా సాగిందని, ప్రేక్షకుల చప్పట్లు తనలో ఉత్సాహాన్ని నింపాయని పేర్కొన్నారు. మళ్లీ నటనలోకి రావడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించిన రంభ, తనతో కలిసి నటించిన చాలా మంది సహ నటులు ఇంకా ఇండస్ట్రీలో కొనసాగుతున్నారని, వారి సహకారం తనకు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుతం తన వద్ద కొన్ని సినీ ఆఫర్లు ఉన్నాయని, త్వరలోనే తాను నటించబోయే చిత్రం గురించి వివరాలు వెల్లడిస్తానని తెలిపారు. రంభ రీ ఎంట్రీ గురించి ఇటీవల తమిళ నిర్మాత కలైపులి ఎస్.థాను మాట్లాడుతూ.. రంభ మళ్లీ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. రంభ ఆర్థికంగా ప్రస్తుతం స్థిరంగా ఉన్నారు.



## రామ్ చరణ్ ఆతిథ్యానికి ఫిదా అయిన హృతిక్ రోషన్ మాజీ భార్య

బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. తన డ్యాన్స్‌తో ఎంతో మంది మనసులని దోచుకున్నాడు. ప్రస్తుతం ఎన్టీఆర్‌తో కలిసి వార్ 2 అనే చిత్రం చేస్తున్నాడు. అయితే హృతిక్ కెరీర్ పరంగా దూసుకుపోతూనే ఆయన పర్సనల్ లైఫ్ మాత్రం కాస్త డిస్టర్బ్ అయింది. తన భార్యతో వచ్చిన మనస్పర్ధల వలన విడాకులు తీసుకున్నాడు. ఇక హృతిక్ నుండి విడిపోయిన తర్వాత మాజీ భార్య సుసానే ఖాన్ హైదరాబాద్‌తో అనుబంధం కొనసాగిస్తుండడం ఆసక్తికరంగా మారింది. సుసానే ..షారూఖ్ భార్య గౌరీఖాన్ తో కలిసి పలు వ్యాపారాలలో భాగస్వామిగా ఉంది. ఇప్పుడు వారు తమ వ్యాపారాన్ని హైదరాబాద్‌కి విస్తరించాలని అనుకుంటున్నారు. హైదరాబాద్ లో మొట్టమొదటి చార్ కోల్ స్టోర్ ని సుసానే ప్రారంభించారు. ఈ స్టోర్ లాంచ్ కి ముఖ్య అతిథిగా మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హాజరయ్యాడు. అంతేకాదు సుసానే, ఆమె సోదరుడు జాయేద్ ఖాన్ లకు తన ఇంట్లో ఆతిథ్యం కూడా ఇచ్చాడు. దీనికి ఉబ్బితబ్బిబ్బయిన సుసానే, జాయేద్ అతడి ప్రేమ ఆదరాభిమానాలకు పరవశించి రామ్ చరణ్‌పై ప్రశంసల జల్లు కురిపించారు.

# నెగిటివ్ రివ్యూలు ఇచ్చేవారిని మనం ఆపలేం : నాని



ఈ మధ్య విడుదలయిన తెలుగు సినిమాలకు మొదటిరోజు నుంచే నెగిటివ్ రివ్యూలు వస్తున్న విషయం తెలిసిందే. గతవారం విడుదలైన అర్జున్ సన్నాఫ్ వైజయంతీతో పాటు ఇటీవల విడుదలైన మ్యాడ్ స్క్వేర్ చిత్రాలకు పలు వెబ్‌సెట్స్ సినిమా బాగలేదని నెగిటివ్ రివ్యూలు ఇచ్చాయి. అయితే దీనిపై చిత్రబృందం ఆగ్రహం వ్యక్తం చేసింది. సినిమా బాగున్న కూడా కొన్ని వెబ్‌సైట్‌లు కావాలని నెగిటివ్ ప్రచారం చేస్తున్నాయని.. టాలీవుడ్‌లో రివ్యూలు బ్యాన్ చేయాలని పలువురు ప్రముఖులు పిలుపునిచ్చారు. తాజాగా ఇదే విషయంపై కథనాయకుడు నాని స్పందించాడు. నేచురల్ స్టార్ నాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలోనే మేకర్స్ ప్రమోషన్స్‌లో షురూ చేశారు. ఇందులో భాగంగానే వరుసగా ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నాడు నాని. తాజాగా ఒక ఇంటర్వ్యూలో నానిని.. సినిమా విడుదల కాగానే రివ్యూలు ఎందుకు అని ఈ మధ్య అంటున్నారు. దీనిపై మీ స్పందన ఏంటి అని అడుగగా.. నాని మాట్లాడుతూ.. సినిమాలకు రివ్యూలు ఇచ్చేవారు ఒకరోజు ఆగమని చిత్రయూనిట్‌లు చెబుతున్నాయి. వాళ్లు ఎందుకు ఆగుతారు. దీనిని ఒక్కరోజు లాగవచ్చు.. లేదా రెండు రోజులు లాగవచ్చు.. కానీ చెప్పాల్సింది మాత్రం ఆపరు. ఇంతకుముందు అంటే సోషల్ మీడియా లాంటివి లేవు. కానీ ఇప్పుడు ఏం చేసిన తెలుస్తుంది. కానీ రివ్యూలు ఇచ్చేవాళ్లు కూడా.. నాకు నచ్చలేదని చెప్పకుండా.. ప్రజలకు నచ్చట్లే అని చెప్పడం కరెక్ట్ కాదు. అందుకు నాకు నచ్చలేదని చెప్పండి. మీరు చెప్పింది 10 రోజుల్లో జరిగితే అది డిజాస్టర్ అని డిక్లేర్ చేయండి.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,